
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 4, నవంబర్ 2024 16 పేజీలు



## పాలనలో పనిమంతుడు ... కలెక్టర్ హనుమంతుడు

- డుమ్మాల ఉద్యోగులకు ఆయన ఒక డిక్టేటర్
- పనిచేసే వారికి కితాబులు
- పని దొంగలకు తాకీదులు
- పరిపాలనపై పాలన అధికారి మార్పు
- ఆకస్మిక తనిఖీలతో .. విధులకు ఎగనామం పెట్టే ఉద్యోగులకు హడల్
- గాడిలోకి పడుతున్న మెరుగైన పరిపాలన



15లో..



### దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో

# ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు

- రెసిడెన్షియల్ పాఠశాలల అభివృద్ధికి ఏటా రూ.5 వేల కోట్లు
- రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా సిఎం రేవంత్‌తో సహా మంత్రులం 18 గంటలు పని చేస్తున్నాం
- 20 నెలల్లో ఎస్ఎల్‌బిసి పూర్తి చేస్తాం
- పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ విద్యార్థుల మెస్ ఛార్జీలకు ఒక్క రూపాయి పెంచలే..
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

**హుజూర్‌నగర్, గరిడేపల్లి, ప్రభాతవార్త:** భారతదేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్న ఘ నత కాంగ్రెస్ ప్రభుత్వందేనని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో నిర్మించనున్న ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కలిసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించి అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలల అభివృద్ధికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏడాదికి రూ.70 కోట్లు కేటాయిస్తే ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అభివృద్ధికి ఏటా రూ.5 వేల కోట్లు కేటాయించి బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నిరుపేద పిల్లలకు ఉచిత విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

2 లో..



### కార్తీక మాసం ప్రారంభంతో..

# ప్రారంభమైన ముహూర్తాలు

- ఇక ఐదు నెలలు ముహూర్తాలు
- ఒక్కటి కానున్న వేలాది జంటలు
- కళ్యాణ మండపాలకు పెరిగిన డిమాండ్
- అంతా బిజీ..బిజీ..
- ముందస్తుగా ఫంక్షన్ హాల్స్ బుకింగ్

**ప్రభాతవార్త, సూర్యాపేట :** కార్తీక మాసం ప్రారంభం కావడంతో శుభముహూర్తాలకు వేళయింది. కార్తీక మాసానికి మించిన మాసం లేదు. ప్రతి ఒక్కరూ అధిక శాతం కార్తీక మాసంలోనే శుభముహూర్తాలకు ప్రాధాన్యత ఇస్తారు. గృహ ప్రవేశాలు, వివాహాలు తదితర శుభ ముహుర్తాలను కార్తీక మాసంలో నిర్వహించుకోవడం సర్వసాధారణం. కార్తీక మాసంలో నిర్వహించుకోవడం సర్వసాధారణం, కార్తీక మాస ప్రాధాన్యత అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో అధికశాతం కార్తీక మాసానికే ప్రాధాన్యత ఇస్తారు. నవంబర్ నుండి 2025 మార్చినెల వరకు మంచి ముహూర్తాలు ఉన్నాయి. ఐదు నెలల పాటు పురోమితులు మొదలుకొని వంట మాస్టర్ వరకు ప్రతి ఒక్కరూ బిజి బిజీగా ఉండనున్నారు. ఇప్పటికే ముహూర్తాల నిర్ణయించే పనిలో నిమగ్నమయ్యారు. కార్యక్రమాల నిర్వాహకులు, పురోహితులు, వ్యాపారులు, ఫంక్షన్ హాల్స్ నిర్వాహకులు తమ తమ పనుల్లో బిజీ బిజీగా ఉన్నారు.

2లో..



# సిండికేటుగాళ్లు!

- పత్తి రైతులకు టోకరా
- జిన్నింగ్ మిల్లులే సీసీఐ కేంద్రాలు
- కేంద్రాల వద్దనే వ్యాపారుల కొనుగోళ్లు
- తూకాల్లో భారీ మోసాలు
- జిన్నింగ్ మిల్లులు చెప్పిందే అధికారుల నమోదు

**నల్లగొండ, ప్రభాతవార్త :** వ్యాపారుల మాయాజాలంలో పత్తి రైతులు చిత్తవుతున్నారు. జిన్నింగ్ మిల్లులోనే సీపీఐ కొనుగోలు కేంద్రాలు కొనసాగుతుండడంతో పత్తి అమ్మకాల్లో భారీ మోసాలు జరుగుతున్నాయి. పత్తి అమ్మకాల్లో మార్కెట్ కమిటీలు ప్రభుత్వ శాఖల అధికారులు అసలు పట్టించుకోకపోవడంతో వ్యాపారులది ఆడిందే ఆటగా పాడిందే పాటగా మారింది. దీంతో పత్తి రైతులు వ్యాపారుల వలలో చిక్కుకొని తక్కువ ధరకు అమ్ముకొని ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. జిల్లాలో జిన్నింగ్ మిల్లుల వ్యాపారుల కనుసన్నల్లోనే పత్తి వ్యాపారం సాగుతోంది. సీపీఐ కేంద్రాల మాట అటుంచితే, వరి, మొక్కజొన్న రైతుల మాదిరిగా పత్తి గ్రామాల్లో అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలు లేదు. పండించిన మొత్తం పత్తిని సీసీఐ కొనుగోలు చేసే పరిస్థితి లేదు. దీంతో జిన్నింగ్ మిల్లులే అడ్డాగా దళారుల హవా కొనసాగుతోంది.

2 లో..

# దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు

మొదటి పేజీ తరువాయి





తెలంగాణ విద్యార్థులు విద్యాపరంగా రాణించి ప్రపంచ స్థాయిలో ఇతర దేశాల విద్యార్థులకు పోటీగా నిలిచేందుకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో అన్ని రకాల వసతులను కల్పించి విద్యార్థుల విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసు ్తదన్నారు. సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెస్ ఛార్జీలు రూ.950 నుంచి రూ.1330కి, హైస్కూల్ విద్యార్థులకు రూ.1100 నుండి రూ.1540కి, పిజి విద్యార్థులకు మెస్ ఛార్జీలు రూ.1500 లు ఉండగా వాటిని రూ.2,100 లకు పెంచామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా సిఎం రేవంత్‌రెడ్డితో సహ మంత్రులంతా రోజుకు 18 గంటలు పని చేస్తున్నారని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకొని అప్పులపాలు చేస్తే ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతిపైసా పేదల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ఖర్చు పెడుతున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్‌బిసి సొరంగ ప్రాజెక్టును కాంగ్రెస్ హయాంలో మొత్తం 42 కిలోమీటర్లలో సొరంగమార్గం, 32 కి లో మీటర్ల నిర్మాణ పనులు పూర్తి చేస్తే 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం 10 కిలోమీటర్ల పనుల్లో ఒక కిలో మీటర్ కూడా పూర్తి చేయలేని అసమర్థులని విమర్శించారు. 20 నెలల్లో ఎస్ఎల్‌బిసి సొరంగ మార్గం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సన్న వడ్లకు ఇప్పుడు అందిస్తున్న ధర రూ.2,320కు అదనంగా త్వరలోనే రూ. 500ల బోనస్ అందించి చివరి గింజ వరకు ప్రభుత్వమే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. సంక్రాంతి పండుగ నుంచి రాష్ట్రంలో రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసుకుంటూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ము ందుకు తీసుకు వెళుతున్నామనే విషయం ప్రజలు గమనించాలని కోరారు.

నియోజకవర్గ ప్రజలే తమ బిడ్డలని, తమను ఆదరిస్తున్న కోదాడ, హుజూర్‌నగర్ నియో జకవర్గ ప్రజలకు అభివృద్ధిని కానుకగా అందిస్తానన్నారు. సినిమాటోగ్రఫీ, రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు రహదారి నిర్మాణంలో భాగంగా డబల్ రోడ్డు నిర్మాణం కోసం నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషి గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పి.రాంబాబు, జడ్పీ సిఈవో అప్పారావు, మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్, తహసిల్దార్ బండ కవిత, ఎంపిడివో సరోజ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిపిలు కటకం ఆశ రమేష్, పైడిమర్రి రంగనాథ్, గడ్డిపల్లి మాజీ సర్పంచ్ సుందరి నాగేశ్వరరావు, ఆరెపురి నారాయణ, బాణోతు శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం ప్రారంభంతో...
# ప్రారంభమైన ముహూర్తాలు

మొదటి పేజీ తరువాయి

ముఖ్యంగా ఫంక్షన్ హాల్స్‌ను ముందుగానే బుక్ చేసుకుంటున్నారు. గత నెల రోజులుగా శుభ ముహూర్తాలు లేక ఫంక్షన్ హాల్స్ ఉపయోగంలో లేవు. ప్రస్తుతము కళ్యాణ మండపాలను ఆకర్షణీయంగా తయారు చేస్తున్నారు. శుభ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యే ప్రతి ఒక్కరికి డిమాండ్ పెరగనుంది. వెడ్డింగ్ ప్లానర్లు, అలంకరణ డిజైనర్లు తమతమ పనుల్లో బిజీగా మారారు. అంతేకాకుండా పురోహితులు, పెళ్లి మండపాల డిజైనర్లు, మెహంది డిజైనర్లు, ఫోటోగ్రాఫర్లు, క్యాటరింగ్, వంట మాస్టర్లు, మంగళ వాయిద్యాలు వాయించేవారు. ఐదు నెలల పాటు బిజీగా గడపడంతో పాటు ఉపాధి దొరుకుతుంది. ఫంక్షన్ హాల్స్ కూడా డిమాండ్ బాగా పెరిగింది. ఒక వివాహ శుభ కార్యము నిర్వహిస్తే 20,000 వేల రూపాయల నుంచి ఖర్చు ప్రారంభించి వేల రూపాయల్లో ఖర్చు చేస్తున్నారు. కొన్ని ఫంక్షన్ హాల్స్‌లో వివాహాల నిర్వహణకు లక్షల్లో ఖర్చు అవుతుంది. అయినప్పటికి ఖర్చుకు వెనకాడకుండా కార్యక్రమాల నిర్వహణకు ముందుకొస్తున్నారు. శుభ ముహూర్తాలు నవంబర్ నెలలో 3, 7, 8, 13, 14, 17, 22, 23, 25, 28, 29 తేదీలలో శుభ ముహూర్తాలు ఉన్నాయి. డిసెంబర్ మాసంలో 3, 4, 5, 9, 9, 11, 14, 15 తేదీలలో ముహూర్తాలు ఉన్నాయి. 2025వ సంవత్సరం జనవరి 31 నుంచి ముహూర్తాలు ప్రారంభమై మార్చి వరకు ఉన్నాయి. ఫిబ్రవరిలో 2, 7, 8, 13, 14, 16, 20, 22, 23 తేదీలలో ముహూర్తాలు ఉన్నాయి. మార్చిలో 1, 6 తేదీలలో మంచి ముహూర్తాలు ఉన్నట్లు పురోహితులు పేర్కొన్నారు. ఉగాది తర్వాత నూతన తెలుగు సంవత్సరాది పంచాంగం ప్రకారం ముహూర్తాలను నిర్ణయిస్తారు. ఇది ఇలా ఉండగా ముహూర్తాల సీజన్ బడా వ్యాపారులకే కాకుండా చిరు వ్యాపారులకు కూడా మంచి అవకాశం బ్యాండు మేళంతో పాటు డీజే వారికి ఉపాధి దొరుకుతుంది. షాపింగ్ మాల్స్‌తో పాటు గోల్డ్ షాప్‌లో బంగారు ఆభరణాలు అమ్మకాలు భారీగా జరుగుతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో శుభ ముహూర్తాల సందడి ప్రారంభమైంది. ఫంక్షన్ హాల్స్ ముందుగానే బుక్ చేసుకోవడంతో కొందరికి దొరకని పరిస్థితి ఏర్పడింది. కళ్యాణ మండపాలలో, ఫంక్షన్ హాల్స్‌లో వసతుల ప్రకారం 40 వేల రూపాయల నుంచి 3 లక్షల వరకు అద్దె వసూలు చేస్తున్నారు. వివాహాల సీజన్ ప్రారంభం కావడంతో వస్త్రాలు, బంగారము తదితర వస్తువుల ధరలు ఒక్కసారిగా పెంచారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కొందరు హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లి అవసరమైన వస్తువులను కొనుగోలు చేసుకుంటున్నారు. ముందుగానే ఫంక్షన్ హాల్స్ బుకింగ్ చేసుకోవటంతో దొరకని వారు దేవాలయాల ప్రాంగణాల్లో, కొందరు ఇళ్లవద్దే వివాహాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రం పరిసరాల్లో నెలరోజుల ముందుగానే అడ్వాన్స్ చెల్లించి కళ్యాణ మండపాలను బుక్ చేసుకున్నారు. కొద్ది రోజులుగా శుభముహూర్తాల కోసం ఎదురుచూస్తున్న వారు కార్తీక మాసం ప్రారంభంతో ముహూర్తాలు మొదలవడంతో అంతా బిజీ అయ్యారు.

# 2,160 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం డిసెంబర్ నాటికి పూర్తి చేయాలి

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 3 ప్రభాతవార్త:** హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని పేదలకు అందించనున్న సింగిల్ బెడ్‌రూం 2,160 ఇందిరమ్మ ఇండ్ల పునర్ నిర్మాణం డిసెంబర్ చివరికి పూర్తి చేయాలని భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క,. సినిమాటోగ్రఫీ, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఫణిగిరి గట్టు వద్ద ఉన్న మోడల్ కాలనీ, సింగిల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాన్ని ఆయన పరిశీలించి మాట్లాడుతూ నూతన సంవత్సర కానుకగా పేదలకు సింగిల్ బెడ్‌రూం ఇండ్లు అందిస్తామని తెలిపారు. అర్హులైన పేదలందరికీ పార్టీలకతీతంగా సొంత గృహాలు అందించి పేదల రుణం తీరు ్చకుంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు త న్నీరు మల్లికార్జున్, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, సుంకరి శివరాంయాదవ్, వల్లపుదాసు కృష్ణ, సైదామేస్త్రీ, కుంట సైదులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.





# సిండి 'కేటుగాళ్లు'

మొదటి పేజీ తరువాయి

సీసీఐ కేంద్రాల్లో అధికారులు తేమశాతం, పత్తి నాణ్యత పేరుతో కొర్రీలు పెడుతుండడంతో రైతులు సీసీఐకి తీసుకెళ్లినా కొనే పరిస్థితి లేక అక్కడే ఉన్న దళారులకు ఏడికొకాడికి కాంటా వేస్తున్నారు. నిబంధనల పేరుతో సీసీఐ పెడుతున్న ఇబ్బందుల కారణంగానూ పత్తి వ్యాపారులకు అమ్మే పరిస్థితి ఏర్పడుతోందని రైతులకు వాపోతున్నారు. పత్తి సీసీఐ కేంద్రాలకు తరలించకుండానే బయటే అమ్మేసుకుంటున్నారు. జిల్లాలో జిన్నింగ్ మిల్లుల వ్యాపారుల కంట్రోల్లోనే పత్తి వ్యాపారం జరుగుతోంది. వ్యాపారులు గ్రామాలకు వెళ్లి పత్తి కొంటున్నారు. ఈ కొనుగోళ్లపై మార్కెటింగ్ శాఖ అధికారులు నిఘాలేదు. ఒకవేళ వ్యాపారులే కొన్నా సీసీఐ ధరకు తక్కువ కాకుండా చెల్లించాలి. రైతులు ఎలాగూ సీసీఐకి అమ్మరనే విషయం పసిగట్టి వ్యాపారులు తక్కువ ధర, తూకం, తేమ పేరుతో దగా చేస్తున్నారు. నల్లగొండ జిల్లాలోని నల్లగొండ, మల్లేపల్లి, దేవరకొండ, డిండి, చండూర్, నకిరేకల్, చిట్యాల, శాలిగౌరారం, మర్రిగూడ, హాలియా, పెద్దపూర, చింతపల్లి తదితర ప్రాంతాల్లో మొత్తం 24 కాటన్ మిల్లులున్నాయి. ప్రభుత్వం 'ఎ గ్రేడ్ క్వింటాలుకు రూ. 7,525 గ్రేడ్ – 'బి'కి రూ. 7,125గా నిర్ణయించింది.

### గతేడాది కంటే పెరిగిన సాగు విస్తీర్ణం....

జిల్లాలో గత సంవత్సరం 5,66,850 ఎకరాల్లో పత్తి సాగుచే చేస్తే ఈసారి 6.43 లక్షల ఎకరాలు సాగు చేశారు. గతేడాది కంటే ఈ సారి ఎక్కవ వేశారు. అయితే వర్షాలు లేక దాదాపు లక్ష ఎకరాల్లో పత్తి పంటకు నష్టం వాటిల్లింది. సాగుకు అన్ని రకాలా అనుకూలిస్తే సాధరణంగా ఎకరానికి 12 నుంచి 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చేది. ఈ సారి అతివృష్టి, రోగాలతో ఎకరానికి 7 నుంచి 8 క్వింటాళ్ల లోపే వస్తుందని జిల్లాలో 49,44,251 క్వింటాళ్లకు పైగా దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు.

### తేమశాతంతో కొర్రీలు...

ఏడాది పోదువు గింజ పత్తి క్వింటాకు రూ. 7,525, మధ్యస్థ గింజ పత్తికి క్వింటాకు రూ. 7,125గా మద్దతు ధరలను ప్రకటించింది. సిసిఐ కొనని పత్తిని మిల్లువద్దే వ్యాపారులు క్వింటా రూ. 6,000 నుంచి రూ. 6,500కు కొని అదే పత్తిని మళ్లీ సీసీఐకి రూ. 7,125కు అమ్ముతున్నారు. దీంతో రైతులు నష్టపోతున్నారు. వ్యవహారం అంతా దళారులు, మిల్లుల వ్యాపారులదే మార్కెటింగ్ శాఖ యార్డుల్లో వసతులు కల్పించి వేలం ద్వారా రైతుల నుంచి పత్తి కొనుగోలు చేయాలి. కానీ జిల్లాలో ఇది ఎక్కడా అమలు కావడం లేదు. మార్కెటింగ్ శాఖ అధికారుల అనుమతి లేకుండా పత్తి అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయి. మార్కెటింగ్ శాఖ పర్యవేక్షణలో జరగాల్సిన అమ్మకాలు జిన్నింగ్ బిల్లుల్లోని అంతర్గతంగా సాగిపోతున్నాయి. వ్యాపారులు చెప్పిన లెక్కలు అధికారులు రికార్డు చేసుకుంటున్నారు. దీంతో అటు రైతులకు, ఇటు మార్కెట్ కమిటీల ఆదాయానికి భారీ గండిపడుతోంది.

### తత్కాల్ నమోదుతో వ్యాపారులకు వరం...

సజన్ల వారీగా రైతులు పండించిన పంటల వివరాలను వ్యవసాయాధికారులు అన్‌లైన్లో నమోదు చేయాలి. ఈ క్రమంలో నమోదులో చేసిన తప్పిదాలతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. అన్‌లైన్లో రైతు పంట వివరాలు నమోదు కాకపోవడంతో సీసీఐలో పత్తిని అమ్ముకునే పరిస్థితి లేదు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు రైతులు పత్తి సీసీఐకి అమ్ముకునేందుకు తత్కాల్ పద్ధతిలో ధ్రువీకరణ పత్రం ఇచ్చేందుకు ఏఈవో, అరలకు అవకాశం కల్పించారు. దీనిని ఆసరాగా చేసుకుంటూ దళారులు రైతుల వద్ద తక్కువ రేటుకు పత్తికొని తత్కాల్ ధ్రువీకరణ పత్రాలను కూడా రైతుల పేరిట తీసుకుంటూ సీసీఐలో ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. తత్కాల్ వ్యాపారుల మోసాలకు వరంగా మారింది. ఇలా వ్యాపారులు నయాదందాకు తెరలేపారు. పత్తి సాగు చేయకున్నా ఏఈవో, అర్వల వద్ద నమోదు చేయించుకొని బినామీల పేర్ల మీద పత్తి విక్రయాలు జరుపుతూ రూ. కోట్లు గడిస్తున్నారు. దీనిపై అధికారులు నిఘా పెట్టకపోవడంతో రైతులు మోసపోతున్నారు. దోపిడీ యథేచ్ఛగా కొనసాగుతోంది.

### తూకాల్లో భారీ మోసాలు..

మార్కెట్ కమిటీల అధికారుల ప్రింపు లేని ధోరణితో మిల్లుల్లో తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నారు. వీటిపై అధికారుల పర్యవేక్షణ లేక బయట మార్కెట్ కంటే తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్ కమిటీల్లో అయితే వేలం పెట్టి ధరలను నిర్ణయించే అవకాశం ఉండేది. ప్రైవేట్ మిల్లుల్లో ఇదేమి లేక వ్యాపారులు చెప్పిన ధరలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉందని రైతులు వాపోతున్నారు. అడిగేవారు లేదు కదా? అని తూకాల్లోను మోసాలకు పాల్పడుతున్నారు. అన్ని జిన్నింగ్ మిల్లుల్లో వేబ్రిడ్జిపై తూకం చేసిన తర్వాత అన్లోడ్ చేస్తారు. ఈ తూకాన్ని రైతులకు అసలే చూపించరు. వారు వేసిన వెయిట్ ప్రకారమే బిల్లు వస్తుంది. మార్కెట్ అధికారులకు తెలిసే ఈ తతంగం జరుగుతోందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# మూసీ ప్రాంత ప్రక్షళనపై చర్యలేవి : సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

*బీబీనగర్, నవంబర్ 3 ప్రభాతవార్త*



యాదాద్రి భువనగిరి జిల్లాలోని మేజర్ మండలాల్లో ప్రవహిస్తున్న మూసీ ప్రక్షళనకు, కాలుష్య నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నారో,ఎన్ని నిధులు కేటాయించారో బహిరంగంగా తెలియ పర్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం మండల 8వ మహాసభ దేవేందర ఎడ్డి, యాదమ్మల అధ్యక్షతన షాదీఖాణాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ సిఎం జిల్లా ప్రాంతం గురించి ఇప్పటి వరకు ఒక్క మాట కూడా చెప్పలేదన్నారు. ఈ ప్రాంతంలో మూసీ జల కాలుష్యంతో పండిన పంటలు, మత్స్య సంపద ఇతర పంటలన్నీ కూడా విషంగా మారుతున్నా యన్నారు. ఈ ప్రాంత ప్రజలంతా అనేక రకాలైన ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురౌతున్నారని, మూసీ ప్రక్షళన చేపడు తున్నామని మాటలే తప్పా చేతల్లో లేదన్నారు. ఎయిమ్స్‌లో పూరి స్థాయిలో వైద్య సేవలు అందుబాటులోకి వచ్చేలా సరైన సదుపాయాలు, నిధులు కేటాయించి ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యంను కాపాడాలన్నారు. రానున్న కాలంలో ఎర్రజెండా నాయకత్వంలో పేదల ఇండ్ల స్థలాల కోసం, ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం అనేక పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాలకు ప్రజలు మద్దతు తెలపాలన్నారు. ఈ మహాసభల్లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు చింతల సుబ్బారెడ్డి, బాలబోయిన జంగయ్య, ఈశ్వర్, ఓవల్దాస్ సతీష్, మాదారం శివకుమార్, మేకల బాబు, జక్కి చిన్న మల్లేశం, మంద కిరణ్, సతీస్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ మహాసభల ప్రారంభంలో సిపిఎం సీనియర్ నాయకులు రేసు రామచంరదారెడ్డి జెండాను ఆవిష్కరించగా, ఇటీవల అమరులైన అఖిల భారత కార్యదర్శి సితారాం ఏచూరీ, మండల నాయకులు మద్దూరి ఐలయ్యలకు సంతాప తీర్మాణం ప్రవేశపెట్టి శ్రద్ధాంజలి ఘటించారు.

# ఆలయ నూతన కమిటీ ఎన్నిక

*నాగార్జునసాగర్ 03 ప్రభాతవార్త*



మాజీ సిఎల్పీ నాయకులు కుందూరు జానారెడ్డి నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డిని కలిసిన శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ కాళికాదేవి ఆలయ నూతన కమిటీ ఎన్నుకున్న సందర్భంగా వారిని కలిసి ఆశీర్వాదం తీసుకున్న ముత్యాలమ్మ ఆలయ కమిటీ. అమ్మవారి ఆలయ కమిటీ అధ్యక్షులుగా మంజుల జనార్ధన్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా మంద రఘువీర్ బిన్ని, కోశాధికారిగా సభావత్ చంద్రమౌళి నాయక్, ఉపాధ్యక్షులుగా అల్పురి శ్రీనివాస్, మేకల సాగర్‌రెడ్డి, మునావత్ శివనాయక్, కేశవ్ మౌని వెంకటేశ్వర్లు గౌడ్, జాయింట్ సెక్రటరీలుగా భూషరాజుల కృష్ణయ్య, మేకల వెంకటయ్య ముదిరాజ్, కమిటీ సభ్యులుగా మల్లేపల్లి సైదిరెడ్డి, గోలి పరమేష్, పిన్నింటి అప్పారావు, తంగరాజు, పల్లెవోలు రమణ, రుద్రారం దుర్గయ్య, రావూరి దేశనాయక్, పగిడిమర్రి యోహాను, పోలోజు శ్రీనివాసచారి, హీరోకార్ జాంగిర్, మంగళగిరి వెంకోజీ, మాయ కోటి, నాగార్జున అంతటి నిరంజన్‌గౌడ్, హరిచంద్రనాయక్, కుర్ర హనుమాన్ నాయక్, పందిర్ల బాబు, సత్యనారాయణ, జటావత్ బాలునాయక్, స్టీరింగ్ కమిటీ సభ్యులుగా మరిపూడి శ్రీనివాసు, పత్తి రాంబాబు, రామకృష్ణారెడ్డి, రాంబాబు, శంకర్, విష్ణుమూర్తి, రమేష్ జి, నాగార్జున, రాము యాదవ్, ఉదయ్, కుమార్‌గౌడ్, సాంబశివ, నెట్‌వర్క్ నరేందర్ తదితరులు ఎన్నికయ్యారు.


# ఫాతిమా కుటుంబాన్ని పరామర్శించిన జటావత్ రవి

*పెద్దవూర, నవంబర్ 3 ప్రభాతవార్త:*

మండలంలోని చింతపల్లి మాజీ మస్కూర్ ఫాతిమా మృత దేహానికి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జటావత్ రవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, అబ్బాస్, నరేందర్, జాన్ రెడ్డి, పర్ష తదితరులు పాల్గొని నివాళులర్పించాం

# నీలిమ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

*బీబీనగర్, నవంబర్ 3 ప్రభాతవార్త*




జుబీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామంలో నీలిమ ఆస్పత్రి వారి సౌజన్యంతో గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చశ్రారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 400 మందికి వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. క్యాంపులో డిస్కౌంట్ కార్డును అందజేశారు. కార్డు ద్వారా ఆస్పత్రిలో అన్ని రకాల సదుపాయాలకు 50 శాతం డిస్కౌంట్ వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జక్కి నగేష్, నీలిమ, ఎడ్ల భరత్‌రెడ్డి, తెల్బూరి వీరమల్లయ్య, కొమ్ము మల్లేశం, వైద్య సిబ్బంది తదితరులున్నారు.



# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 3:*



హాలియా మున్సిపాలిటీలోని విద్యుతన అఫీస్‌లో విద్యుత్ వినియోగ దారుల దినోత్సవం నిర్వహించారు. స్థానిక 11 వార్డులోని వీరయ్యనగర్, అంగడి బజార్, రామచంద్రానగర్, జానారెడ్డి నగర్‌లో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ ఏడీ, ఏఈకి హాలియా బీఆర్ఎస్ మున్సిపాల్ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్‌రెడ్డి వినతి పత్రం సమర్పించారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**చండూరు రూరల్,3నవంబర్,ప్రభాతవార్త:** చండూరు మండలంలోగల పుల్లెంల గ్రామానికి చెందిన వట్టికోటి సైదులు అనారోగ్యంతో అకాల మరణం చెందారు. ఆయనతోపాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 10వ తరగతి 1998-99 బ్యాచ్‌కు చెందిన చిన్ననాటి స్నేహితులు ఆదివారం సైదులు కుటుంబాన్ని పరామర్శించారు.తమ మిత్రుడైన సైదులు కుటుంబాన్ని ఆదుకోవాలని అంతా కలిసి సమకూర్చిన రూ.60 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేసి అండగా నిలిచారు.భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



## నేరాలు-దారుణాలు

# తండ్రి కొడుకుల మృతదేహాలు లభ్యం

*నల్లగొండ, నవంబర్ 03, ప్రభాతవార్త :*



ఎ ఎమ్మార్పీ ప్రధాన కాలువలో గల్లంతైన తండ్రీ కొడుకుల ఆచూకి ఆదివారం లభ్యమయింది. ఇద్దరి మృతదేహాలు కాలువలో లభ్యమయ్యాయి. నల్లగొండ జిల్లా కనగల్ మండలం శాబ్దుల్లాపురంలో తండ్రీ కొడుకులు గ్రామ సమీపంలో ఉన్న ఏఎంఆర్పీ కాలువలో ఈతకు వెళ్లి శనివారం గల్లంతైన సంగతి విధితమే సురవరం దామోదర్, అతని కొడుకు ఫణీంద్రవర్మ ఇద్దరూ కాలువలో పడి గల్లంతయ్యారు. అప్పటి నుంచి గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. కనగల్ పోలీసులు, దామోదర్ బంధువులు ప్రధాన కాలువ వెంట గాలింపు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఆదివారం మొదటగా దామోదర్ మృతదేహం గుండ్లపల్లి సమీపంలో కాలువలో బయటపడగా, తదుపరి ఫణీంద్ర వర్మ మృతదేహం కోదండపురం సమీపంలో ఏఎంఆర్పీ ప్రధాన కాలువలో లభ్యమయింది. ఇరువురి మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తండ్రీ కొడుకులు ఇద్దరు విగత జీవులుగా మారడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి. బంధువుల రోదనలు మిన్నంటాయి కాగా మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కనగల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# శంకరయ్య మృతదేహం లభ్యం

*నార్కట్‌పల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త*



కుటుంబ సభ్యులతో బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టును సందర్శించడానికి వచ్చిన అప్పాజిపేట గ్రామానికి చెందిన గుండాల శంకర్ తండ్రి యట్టయ్య (48) శనివారం ప్రాజెక్టు నీటిలో కాళ్ళు చేతులు కడగడానికి దిగి కాలుజారి పడి గల్లంతయిన సంఘటన తెలిసిందే.కాగా శనివారం రాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు నార్కట్‌పల్లి సిఐ నాగరాజు ఆధ్వర్యంలో గజ ఈతగాళ్ళ గాలింపు చేపట్టగా ఉదయం 9 గంటల ప్రాంతంలో శంకర్ మృతదేహం లభ్యమవగా పంచనామా చేసి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

*చౌటుప్పల్, నవంబర్ 3 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ శివారులో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో వ్యక్తికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు, మృతురాలి తండ్రి కొలుకులపల్లి బాలరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొయ్యలగూడెంకు చెందిన కరంటోతు ఈశ్వర్, పీపల్‌పహాడ్‌కు చెందిన ఊదరి శివతేజలు ఎల్లగిరిలోని మా ఇంటికి మా కుమారుడైన కొలుకులపలిల రామ్‌చరణ్ అలియాస్ చింటు(16)ను ఎక్కించుకుని మోటార్ సైకిల్‌పై తూప్రాన్‌పేటకు వెల్తున్నారు. ఈ క్రమంలో విజయవాడ నుంచి హైద్రాబాద్ వైపు వెళ్తున్న ఐచర్ బస్సు డ్రైవర్ ముద్దం రవి అతి వేగంగా వచ్చి బలంగా ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో రామ్‌చరణ్ మోటార్ సైకిల్‌పై నుంచి కింద పడి తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ఆస్పత్రికి తరలించగా ప్రాథమిక వైద్యం అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్‌కు తీసుకెళ్లాలని సూచించాగా, హైద్రాబాద్‌కు వెల్తున్న సమయంలో మార్గమధ్యలోనే మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున న్నట్లు పోలీసులు తెలిపారు.

**NAME CHANGE**
I, Wahed Unnisa, R/o H.No. 1-3-367, Pahadi Nagar, Near Urdu School, Bhongir, Yadadri Bhongir Dist, (Ts) Changed My As Waheda, W/o Mohammed Jahangeer.

## రక్తహీనతతో పలు అనారోగ్య సమస్యలు

**కోదాడ ప్రభాతవార్త:**

రక్తహీనతతో పలు అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని పట్టణ ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ప్రమీల శ్రీపతి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో అనీమియా, అడోల్సెంట్‌లపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని ఆమె మాట్లాడారు. నేటి కాలంలో ప్రపంచవ్యాప్తంగా చాలామంది రక్తహీనత సమస్యతో బాధ పడుతున్నారని, స్త్రీలలో ఎక్కువగా ఈ సమస్య ఉందని, స్త్రీలలో హిమోగ్లోబిన్ తక్కువగా తయారు కావడం వల్ల, ఎర్ర రక్తకణాల సంఖ్య తగ్గటంతో ఈ ఎనీమియా సమస్య వస్తుందని, రక్తహీనతతో బాధపడుతున్న వారి శరీరంలోని అవయవాలు సరిగా పని చేయకపోవడం, అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని అన్నారు. ఈ సమస్య నివారణకు ప్రతి ఒక్కరు రోజువారి ఆహారంలో అన్ని రకాల ఒడ్లు, తాజా కూరగాయలు, ఆకుకూరలు




తీసుకోవాలని, అంతేగాక విటమిన్ సి అధికంగా ఉండే ఉసిరికాయలు, సిట్రస్ పండ్లు, టమాట, ఖర్జూరం, బెల్లం, నల్ల నువ్వులు, జీడిపప్పు తీసుకోవాలని సూచించారు. రక్తహీనత సమస్యకు చికిత్స కంటే నివారణ ఒక్కటి ఉత్తమ మార్గం అని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపాట్ డాక్టర్ పి.గాంధీ, గమనం స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధురాలు అంకతి అనసూయ, హ్యూమానిటీస్ విభాగాధిపతి రమేష్, అధ్యాపకులు నరసింహారావు, అబ్దుల్ మన్నంన్, విద్యార్థినులు పాల్గొన్నారు.

## కమ్మవారి కార్తీక మాస వనభోజనాలను విజయవంతం చేయాలి

**మునగాల ప్రభాతవార్త:**



పవిత్రమైన కార్తీకమాస వనభోజన మహోత్సవంతో భాగంగా కోదాడ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నలజాల శ్రీనివాసరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ స్థాయిలో కమ్మ సంక్షేమ సంఘం తరపున వనభోజన మహోత్సవని విజయవంతం చేయాలని కోదాడ నియోజకవర్గ కమ్మ సంఘం నాయకులు మునగాల మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గల కమ్మ సంఘం, రాష్ట్ర స్థాయిలో ఉన్న నాయకులు మునగాల మండలంలో కమ్మ సంఘ పెద్దలు, మహిళలు ప్రతి ఒక్కరు హాజరు కావాలన్నారు. కరపత్ర ఆవిష్కరించి, ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ప్రచారం నిరర్వహించారు. ఈ కార్తీక వనభోజనములు దొరకుంట ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద ఏర్నేని వెంకటరత్నం బాబు తోటలో నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో మొదటగా ఉదయం మహిళలచే ఉసిరి చెట్టు పూజా కార్యక్రమాఉల నిర్వహించడం జరుగుతుందని, అనంతరం సభా కార్యక్రమాలు ఉంటాయని, బాలలచే సాంస్కృతిక కార్యక్రమాలు అనంతరరం ఆటపాట పాటుగా ఈ సమ్మేళనాన్ని ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించడం జరుగుతుందని కమ్మ పెద్దలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘ కార్యవర్గ సభ్యులు సాతులూరి హనుమంతరావు, నల్లపు నేను కృష్ణారావు, కర్రీ సుబ్బారావు, చిట్టిబాబు, దేవినేని నాగేశ్వరరావు, గాడిపర్తి మోహన్‌రావు, దేవినేని రాము తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదును పెంచాలి : ముత్తినేని




**చిలుకూరు, నవంబర్ 3 ప్రభాతవార్త :** కోదాడ నియోజకవర్గంలో టిడిపి సభ్యత్వ నమోదును పెంచి పార్టీకి పూర్వవైభవం తీసుకరావడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని టిడిపి రాష్ట్ర నాయకులు ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయనాయకులు నారాచంద్రబాబు నాయుడు ఆధేశానుసారం చిలుకూరు బస్టాండ్ సెంటర్‌లో ఆధివారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ రాబోవు రోజుల్లో తెలంగాణలో అధికారం లోకి రావడం ఖాయమాన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండా సోమయ్య, కొల్లు నర్సయ్య, సాతులూరి గుర్వయ్య. కొల్లు సత్యనారాయణ, శ్రీమ్మనారాయణ, గుండు వీరబాబు, ఎస్‌కె మస్తాన్, కొల్లు బాస్కర్, నాగరాజు, నరసింహరావు, బంక్ సైదు లు, మరీదు శ్రీను తదితరులున్నారు.

## ఆలయాల్లో కార్తీకమాస వేడుకలు

**నడిగూడెం,నవంబర్౦౩,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో కార్తీకమాస వేడుకలు కొనసాగుతున్నాయి. ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అభిషేకాల్లో పాల్గొంటున్నారు. కార్తీకమాసం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకోవడంతో భక్తులు ఎంతో నిష్ఠతో పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. నడిగూడెం శ్రీకోదండ రామస్వామి, దేవాలయంలో ఆకాశ దీపోత్సవం ఆదివారం నిర్వహించారు. భక్తులు దీపాలను వెలిగించి భగవంతుడి కృపకు పాత్రులయ్యారు. సిరిపురం, వేణుగోపాలపురం గ్రామాల్లో రత్నవరం, శ్రీకోదండ రామస్వామి వారి ఆలయాల్లో ఆకాశ దీపోత్సవాలు కార్తీకమాస పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయ అర్చకులు అభిషేక కార్యక్రమాలు చేపడుతున్నారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

## మహిళలు అన్ని రంగాలల్లో ముందుండాలి



**చిలుకూరు, నవంబర్ 3 ప్రభాతవార్త :** మహిళలు అన్ని రంగాలల్లో ముందుండాలని మండల మహిళా సంఘ అధ్యక్షురాలు రెమిడాల జయసుద అన్నారు. మండలంలోని సీతీరామపూరం గ్రామంలో ఆధివారం మహిళా సమాఖ్య సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురి మహిళలకు మహిళా సంఘ సభ్యత్వాన్ని అందజేశారు. గ్రామాలలో సభ్యత్వాలనుముమ్మరంగా చేపట్టి మహిళా సంఘం బలోపెలానికి కృషి చేయాలని కొరారు. ఈ కార్యక్రమంలో అలివేలు, మరియమ్మ, అరుణ,రుద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మండపానికి దాతల విరాళం

**నడిగూడెం,నవంబర్౦౩,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నడిగూడెం శ్రీకోదండ రామస్వామి దేవస్థానానికి అనుబంధంగా కళ్యాణ మండప నిర్మాణానికి గాను ఆదివారం పలువురు దాతలు ముందుకు వచ్చి విరాళం అందజేశారు. ఉపాధ్యాయుడు మన్నెం నిరంజన్‌రెడ్డి దంపతులు 50 సిమెంట్ కట్టలను విరాళంగా అందజేశారు. అదేవిధంగా సిరిపురం గ్రామానికి చెందిన ఎంపటి లక్ష్మణరావు,శోభారాణి



దంపతులు 100 సిమెంట్ కట్టలను విరాళంగా అందజేశారు. మన్నెం సత్యనారాయణరెడ్డి, విజయ దంపతులు 35 సిమెంట్ కట్టలు విరాళంగా అందజేశారు. నక్కా శ్రీను, సత్యనారాయణ, 50 సిమెంట్ కట్టలను విరాళంగా ప్రకటించారు. కోదాడకు చెందిన గీత ఆయిల్‌కార్పొరేషన్ వారు 100 కట్టల సిమెంట్‌ను విరాళంగా అందజేసినట్లు దేవస్థాన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరత్నం, వెంకటేశ్వర్లు, సూర్యప్రకాషరావు తెలిపారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. కళ్యాణ మండప నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు.




## ప్రహరీ గోడ నిర్మాణంతో తొలగిన ఇక్కట్లు

**నడిగూడెం,నవంబర్౦౩,ప్రభాతవార్త :** స్థానిక పశువుల ఆసుపత్రి ప్రహరీ గోడ నిర్మాణంతో ఇబ్బందులు తొలిగాయి. ప్రధాన రహదారి పక్కనే నడిగూడెం పశువైద్యశాల ఉంది. దీంతో పశువైద్యాధికారులు, సిబ్బంది పశువులకు వైద్యం చేయాలంటే ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు రకాల జంతువులు ఆసుపత్రి ఆవరణలో సంచరిస్తుండడంతో ఇబ్బందులు తప్పలేదు. ప్రభుత్వం నిదులు మంజూరు చేయడంతో యుద్ధప్రాతిపదికపై ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టారు. దీంతో పశువులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్యం చేసుకునే అవకాశం కలిగింది. గత కొంతకాలంగా గోడ నిర్మించకుండా వదిలేశారు. పశువైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి నిధులు మంజూరు చేయించి ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేశారు.

## వంటగదులను నిర్మించాలి

**నడిగూడెం,నవంబర్౦౩,ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో అసంపూర్తిగా ఉన్న వంటగదుల నిర్మాణాన్ని వెంటనే పూర్తిగావించాలని మండల సీఐటీయూ కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. మండలంలోని పలు పాఠశాలల్లో వంటగదులు, అసంపూర్తిగా ఉన్నాయి. పలు పాఠశాలల్లో వంటగదుల నిర్మాణం చేపట్టలేదు. దీంతో ఏజెన్సీల సభ్యులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి మెటీరియల్‌ను భద్రపరుచుకోవాలంటే ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. అధికారులు స్పందించి వెంటనే పాఠశాలల్లో వంటగదుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

## జిల్లాలో గ్రంధాలయాల అభివృద్ధికి కృషి

**కోదాడ ప్రభాతవార్త:**



సూర్యాపేట జిల్లాలో గంధాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభినందన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. జిల్లాలోని పలు గ్రంధాలయాలలో నెలకొని ఉన్న పలు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రంధాలయాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు ఉద్యోగులకు, విద్యార్ధులకు, నిరుద్యోగులకు అవసరమైన పుస్తక సామాగ్రిని అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం వంగవీటి రామారావును శాలువాలు పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్రావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, పిఎసిఎస్‌ల చైర్మన్లు నంబూరు సూర్యం, నలజాల శ్రీనివాసరావు, ఇర్ల సీతారామరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**గోవిందరావుపేట ప్రభాతవార్త:** రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర, బోనస్ పొందాలని డిఆర్‌డిఏ పిడిఎం గోవిందు చౌహాన్, సిసి శ్యామ్‌లు అన్నారు. ఆదివారం గోవిందరావుపేట మండలంలోని పసర సిద్దార్థ హైస్కూల్ 163 జాతీయ రహదారి పక్కన స్టేజీ వద్ద శ్రావ్యంజలి గ్రామైక్య సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్నాలతో పాటు దొడ్డు ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.

# మాదిగల ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలి

....యాదగిరి మాదిగ



**చింతపల్లి,3నవంబర్,ప్రభాతవార్త:** నేడు నల్లగొండలో జరగబోయే మాదిగల ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పిఎస్ దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆరెకంటి యాదగిరి మాదిగ పిలుపు నిచ్చారు. ఆదివారం దేవరకొండ నియోజకవర్గంలో వివిద మండలాలకు చెందిన ఎమ్మార్పిఎస్ మండల,గ్రామశాఖ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్ వర్గీకరణ చేయాలని ఆగష్టు 1న సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని కానీ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మాదిగ, మాదిగ ఉప కులాలకు వర్గీకరణ అమలు చేస్తామని చెప్పి నేటికీ అమలు చేయడం లేదని అన్నారు.దీనివల్ల నిరుద్యోగ యువత నష్టపోతున్నారన్నారు.సిఎం నిర్లక్ష్యధోరణికి మాదిగలు ఐక్యంగా మరోసారి పోరాటానికి సిద్ధం కావాలని ,నల్లగొండలో జరిగే మహాసభకు ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నారని,ఎమ్మార్పిఎస్ శ్రేణులు,అనుబంధ సంఘ నాయకులు,నిరుద్యోగులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

*కొండమల్లేపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి పట్టణంలోని కేఆర్‌కే కన్వెన్షన్ హాల్‌లో కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన వడ్త్య అజయ్ - స్వర్ణలతల కూతురు కృషిక పుట్టిన రోజు వేడుకల్లో దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంటు కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్‌ఖాన్, కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్ యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్ 03 ప్రభాతవార్త*



నకిరేకల్ మండలం మర్రూర్ గ్రామానికి చెందిన పుట్ట జానయ్య గౌడ్ లక్ష్మి పుత్రిక నూతన పట్టు వస్త్రాలంకరణకు విచ్చేసి చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల వీరేశం, బిజెఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ బచ్చుపల్లి గంగాధర్ రావు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మెన్ నాగలవంచ వెంకటేశ్వరరావు, నకిరేకల్ మండల పార్టీ అధ్యక్షులు ఏసుపాదం, మాజీ ఎంపిటిసి వీరార్జున్, కాంగ్రెస్ నాయకులు లింగాల వెంకన్న, నర్సింగ్ సైదులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


# బీసీలకు ఎమ్మెల్యే, పార్లమెంటులో రిజర్వుడు స్థానాలు ప్రకటించాలి: టీజేఎస్



**కొండమల్లేపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:** గత నియంతృత్వ ప్రభుత్వాన్ని ఓడించుటకు సంపూర్ణ మద్దతు తెలిపి గెలిపించిన ప్రొఫెసర్ కొందడరాం నాయకత్వంలోని టీజేఎస్ జిల్లా కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టుల నియామకంలో అవకాశం కల్పించాలని, ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులను గుర్తిసామని ప్రస్తుత ప్రభుత్వం మెనిఫెస్టోలో పెట్టడంతో ఉద్యమకారుల ఆశలు చిగురించి కొత్త ప్రభుత్వాన్ని స్వాగతించారు. ఉద్యమకారుల హామీలను వెంటనే అమలు చేయాలని, ఉద్యమంలో సహకరించిన జర్నలిస్టులకు కూడా ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణమునకు ఖర్చులు ఇవ్వాలని తెలంగాణ జన సమితి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవరకొండ నియోజకవర్గంలోని మల్లేపల్లి మండలంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. తెలంగాన జన సమితి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభిస్తూ తెలంగాణ అభివృద్ధి కోసం అన్ని వర్గాల ప్రజలతో, ఉద్యమకారులతో కలిసి ఎప్పటిలాగే పనిచేస్తామని తెలంగాణ జన సమితి బలోపేతం చేయుటకు ఉద్యమకారులు, ప్రజాస్వామ్యవాదులు, వివిధ వర్గాల ప్రజలు తెలంగాణ జన సమితిలో చేరి చేయూతను ఇవ్వాలని కోరారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో టీజేఎస్ కార్యకర్తలు ఎన్నికలల్లో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి, ప్రధాన కార్య దర్శి నాగేశ్వర్‌రావు యాదవ్, దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జి కర్ణకంటి కిరణ్, ఉదయ్ కుమార్, ఆంజనేయులు, సిద్దు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన మాజీ జడ్పీటిసి మాద

*కట్టంగూర్,నవంబర్ 3,ప్రభాతవార్త*




మండలపరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి నల్లగొండలోని వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న పలువురు బాధితులను ఆదివారం రాత్రి కట్టంగూర్ మాజీ జడ్పీటిసి మాద యాదగిరి పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన వైద్యులతో మాట్లాడి వారికి తక్షణమే మెరుగైన వైద్యసహాయం అందించాలని కోరారు. ఈసందర్భంగా ఆయన వెంట కురుమర్తి,ఇస్మాయిల్‌ఫల్లి మాజీ సర్పంచులు బూరుగు శ్రీను, పులిగిల్ల అంజయ్య, మాజీ ఎంపిటిసి దార బిక్షం, కాంగ్రెస్‌పార్టీ నాయకులు మిట్టపల్లి శివ, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, బుచ్చాల వెంకన్నగౌడ్, పొడిచేటి శ్రీకాంత్, బండారు కృష్ణ, మహేష్, శివ, నరేష్ తదితరులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**డిండి,నవంబర్ 3,ప్రభాతవార్త** డిండి మండలంలోని శాంతిగూడెంనకు చెందిన మాజీ సర్పంచి ఇందిరా భాస్కర్‌రెడ్డి తనయుడి వివాహ వేడుకలకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్‌పార్టీ నాయకులు సిరాజ్‌ఖాన్, దొంతినేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ వార్త



# అండర్ 19 కబడ్డీ జిల్లా జట్టు కెప్టెన్‌గా ఎస్ఆర్ విద్యార్థి

*నల్లగొండ, నవంబర్ 03, ప్రభాతవార్త :*



అండర్ 19 కబడ్డీ నల్లగొండ జిల్లా జట్టు కెప్టెన్‌గా స్థానిక ఎస్ఆర్ కళాశాలలో ఇంటర్ సెంటర్ ఇయర్ చదువుతున్న ఆర్. సంపత్ ఎంపికయ్యాడు. ఇటీవల జిల్లాస్థాయిలో జరిగిన కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికైనట్లు కోచ్ తెలిపారు. ఈ నెల 3,4,5 తేదీల్లో మహబూబ్ నగర్ జిల్లాలో జరుగనున్న రాష్ట్ర స్థాయి అండర్ 19 కబడ్డీ పోటీలకు సంపత్ ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ సందర్భంగా సంపత్‌ను ఎస్ఆర్ కళాశాలల ఛైర్మన్ వారదారెడ్డి, డైరెక్టర్ సంతోశ్ రెడ్డి, సీఈఓ సురేందర్ రెడ్డి అభినందించారు. కళాశాల నల్లగొండ జోనల్ ఇంచార్జి దోనాల శ్రీనివాస్ రెడ్డి ఆదివారం విద్యార్థిని అభినందించి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించాలని ఆకాంక్షించారు. అసిస్టెంట్ జోనరల్ ఇంచార్జ్ సతీష్ రెడ్డి, ప్రిన్సిపాళ్లు శ్రీనివాసరావు, రాజశేఖర్ రెడ్డి, కమలాకర్, పీఈటీలు లింగస్వామి, పరమేశ్, కోచ్ ఆవుల చంద్రశేఖర్, సంపత్‌కు అభినందనలు తెలిపారు.

# బిజెపి బలోపేతమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు



**చింతపల్లి,3నవంబర్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బిజెపి బలోపేతమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వర్షిత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో బి జెపిని మరింత బలోపేతం చేసే దిశగా సాగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రభాస్ యోజనలో భాగంగా చింతపల్లి మండలం మాల్ (గోడుకొండ్ల )లో మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్షిత్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోబిజెపి బలోపేతమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రజల్లో అనూహ్య స్పందన చూసి చాలా ఆనందంగా ఉందని,మోదితోనే దేశం సుభిక్షంగా ఉంటుందని ,మన శత్రు దేశాలు మన దేశంవైపు చూడాలంటే వణుకు పుడుతుందని ,ఇలాంటి దేశభక్తుడి నాయకత్వంలో మన దేశం నడుస్తుండటం గర్వకారకమని ప్రజలు గర్వంగా చెబుతున్నారన్నారు. దేశంకోసం మోడి కోసం మనం అని, ప్రజలు బిజెపి సభ్యత్వం తీసుకోవాడం కోసం ముందుకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్,మండల ఉపాధ్యక్షులు గొట్టే పర్వతాలు, కనిగరి గోవర్ధన్, సందుపట్ల రాజేష్, గుర్రం వెంకటరమణ, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్‌గౌడ్,పొలగోని బల్‌రాజ్,తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల ఉసురు పోసుకోవద్దు

...బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కస్తాల వెంకన్న






**చండూరు రూరల్,3నవంబర్,ప్రభాతవార్త:** ఎద్దేడ్చిన యవసం రైతు ఏడ్చిన రాజ్యం ముందల బడదు అన్న సత్యాన్ని విస్మరించి రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతల ఉసురు పోసుకోవద్దని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కస్తాల వెంకన్న, మండల అధికార ప్రతినిధి బొడ్డు సతీష్‌గౌడ్‌లు ఓ సంయుక్త ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఇప్పటికే తమ అసమర్థ పరిపాలనవల్ల పండుగలాంటి వ్యవసాయం దండుగగా మారి రైతన్నలు విలవిలలాడుతున్నారన్నారు.6 గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో అమలు చేస్తామని అబద్ధపు మాటలు చెప్పి నేటికీ 300రోజులు గడిచినా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ రైతులను నిట్టనిలువునా ముంచే ప్రయత్నం చేస్తున్నదని వారు ఎద్దేవా చేశారు.రోజుకో మోసపూరిత ప్రకటన చేస్తూ రుత రుణమాఫీలో మోసం, రైతుబంధు ఇవ్వకపోడం,తుదకు పండించిన పంటను కూడా కొనుగోలు చేయడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు.అబద్ధపు మాటలతో పరిపాలన చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని వారు తెలియజేశారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన వట్టి మాటలు కట్టిపెట్టి ప్రజల కోసం ,వారి అవసారాలు తీర్చేవిదంగా ,ప్రజలకు ఉపయోగపడే పనులను చేపట్టాలని వారు హితవు పలికారు.ఇప్పటికే కురుస్తున్న అకాల వర్షాలకు పంటలు పూర్తిగా నష్టపోయి అన్నదాతలు అతలాకుతలం అవుతుంటే వచ్చిన కొద్దిపాటి పంటను కూడా కొనుగోలు చేయకుండా ఈ ప్రభుత్వం సిసిఐ,ఐకెపి కేంద్రాలను ఇరవై రోజల క్రితమే ప్రారంభించి కొనకుండా కాలయాపన చేస్తుందని,పేరుకే కొనుగోలు కేంద్రాలు అట్టహాసంగా ప్రారంభం చేసి ఇప్పటివరకు కొనుగోలు చేపట్టకపోవడం మూలంగా రైతులు కళ్లాలవద్దే పడిగాపులు కాస్తూ అవస్థలు పడుతున్నారని ఇకనైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి తడిసిన ధాన్యంతో సహా పూర్తిగా కొనుగోలు చేసి అన్నదాతను ఆదుకోవాలని వారు కోరారు.

# అడవిలో అన్నదాత

..ఆకలి దప్పికలను ఆదుకోని అధికారులు

...నామమాత్రంగా వడ్ల కొనుగోలు సూచికలు ఏర్పాటు చేసిన అధికారులు






**మర్రిగూడ,3నవంబర్,ప్రభాతవార్త:** జిల్లా గ్రామీణాభివృద్ధి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కేంద్రాన్ని ఎట్టకేలకు చర్లగూడ ప్రాజెకక్టు కెనాల్ ఆనుకొని ఉన్న వ్యవసాయ భూమిలో నట్టడవిలో అధికారులు ఏర్పాటు చేశారు.మర్రిగూడ మండల పరిధిలో ఉన్న గ్రామాలు ఇక్కడికి వచ్చి కొనుగోలు చేయాల్సిన అవసరం కోసం ప్రారంభించి చేతులు దులిపేసుకున్నారు.అయితే దురదృష్టవశాత్తు రైతన్నలు వరి ధాన్యం ఆరబెట్టుకొని రాత్రిపూట బిక్కుబిక్కుమంటూ ఎలాంటి కాపలా లేకుండా గడుపుతున్నారు.కాగా ముఖ్యంగా మర్రిగూడ మండల కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాల రైతులు ఇక్కడికి ఉదయంనుంచి సాయంత్రంవరకు వచ్చి వరి ధాన్యాన్ని ఆరబెట్టుకునే సమయంలో కనీసం తప్పిక కోసం నీళ్లు కూడా ఏర్పాటు చేయలేదని రైతులు, మహిళలు వాపోతున్నారు.ఆదివారం కావడంతో కనీసం అధికారులు కన్నెత్తైనా చూడకపోవడం మరీ విడ్డూరంగా ఉందని రైతన్నలు వాపోయారు.జిల్లా అధికారుల మెప్పుకోసం మెయిన్ రోడ్డుపై సూచికను అమర్చారే తప్ప రైతుల బాగోగులను చూడటంలో మండలానికి సంబందించిన అధికారులు మాత్రం కనుచూపు మేరలో కనిపించకపోవడం ఆశ్చర్యానికి గురి చేసింది.మహిళలు చిన్నపిల్లలతో సహా ,రైతులు,వృధ్ధులు అక్కడికి వచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకు కనీసం త్రాగు నీరు లేక తిండి తిప్పలు లేక అవస్థలు పడ్డామని పలువురు గ్రామాల రైతులు వాపోయారు. జిల్లా అధికారులు స్పందించి ముఖ్యంగా మండల సంబందించిన అధికారులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ రైతులకు తగు సహాయాలు చేయాలని మండల ప్రజలు రైతులు కోరుకుంటున్నారు.




## వామ్మో...మర్రిగూడ బస్టాండ్

...మర్రిగూడ బస్టాండ్ పేరెత్తితేనే హడలెత్తిపోతున్న ప్రయాణికులు

...బస్టాండ్ మరమ్మత్తుపై అధికారుల చర్యలు ఆమడ దూరమేనా...



**మర్రిగూడ,3నవంబర్,ప్రభాతవార్త:** మర్రిగూడ ఆర్టీసి బస్టాండ్ మరమ్మత్తుల చర్యలు చేపట్టడంలో అధికారులు ఆమడ దూరంలోనే వ్యవహరిస్తున్నారనేది ఇక్కడి పరిస్థితి చూస్తే అర్థమవుతోంది.తెల్లవారు జామున మొదలుకొవని రాత్రి పొద్దు పోయేవరకు బస్టాండ్‌లో హైద్రాబాద్, నల్లగొండ ,మిర్యాలగూడ,దేవరకొండ ,మాల్ తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల వెతలు చెప్పనలవికానివి.మర్రిగూడ మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్‌ను గత ప్రజా ప్రతినిధులు మరమ్మత్తులు చేయడంలో అలసి పోయారు. చినుకు పడిందా బురదమయం.గుంటలు ఏర్పడి నీరు నిల్వ ఉండటంతో ప్రయాణికులు కనీసం బస్సుపై వెళ్లాలనుకున్న పరిస్థితి కడు హీనంగా మారింది.కనీసం సాధార మరమత్తులు చేపట్టి అధికారులు వాహన చోదకులకు, ప్రయాణికులకు తగు సౌకర్యం కల్పించేవిదంగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు,ప్రయాణికులు ఆర్టీసి సంబందిత అధికారులను ,ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

...స్ఫూర్తి ఫౌండేషన్



**నాంపల్లి,3నవంబర్,ప్రభాతవార్త:**నాంపల్లి మండల కేంద్రంలో తల్లిదండ్రులను కోల్పోయి,అనాథలుగా మారి ఆర్థిక ఇబ్బందులతో దీన స్థితిలో ఉన్న ముగ్గురు పిల్లలకు స్ఫూర్తి ఫౌండేషన్ వారు ఆర్థిక సహాయం సహాయం అందించారు.నాంపల్లి మండలం కేతేపల్లి గ్రామానికి చెందిన పల్లేటి మహేష్,యాదమ్మ దంపతులు అనారోగ్య కారణాలవల్ల మరణించారు. వారికి ముగ్గురు సంతానం.వారి చదువులు, జీవనం దీన పరిస్థితిని ప్రభుత్వ ఉపాధ్యాయులు ,సామాజిక కార్యకర్త గురిజ మహేష్ హైద్రాబాద్ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీవ్యాల్‌కి వివరించారు. వెంటనే స్పందించిన ఆయన ఇంటర్మీడియట్ చదువుతున్న పూజ,10వ తరగతి చదువుతున్న పవన్ ,7వ తరగతి చదువుతున్న జయంత్‌లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చదువులు కొనసాగించడానికి ,నిత్యావసర సరుకులకోసం ప్రతి నెల రూ.10 చొప్పున 7 నెలల వరకు 70వేల రూపాయలను అందిస్తామని హామి ఇచ్చారు.కాగా ఈ నెల సహాయం 10 వేల రూపాయలను స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీవ్యాల్ ఆదివారం ఉపాధ్యాయులు ,సామాజిక కార్యకర్త గురిజ మహేష్ ,పిల్లల బంధువులు దామెర దేవేందర్,సందె తిరుమలయ్యల ఆధ్వర్యంలో పిల్లలకు అందజేశారు.

## స్వాముల అన్నదాన రూము ప్రారంబోత్సవం

...లబ్దిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

...కాంగ్రెస్ జిల్లా పులిమామిడి నర్సింంహారెడ్డి



**మర్రిగూడ,3నవంబర్,ప్రభాతవార్త:** మర్రిగూడ మండలం ఎరుగండ్లపల్లి గ్రామంలో హనుమాన్ భక్తుల కోరిక మేరకు కాంగ్రెస్ జిల్లా నాయకులు పులిమామిడి నర్సింంహారెడ్డి, మండల నాయకులు ఏడుదొడ్ల కృష్ణారెడ్డిలు తమ సొంతఖర్చులతో 1 లక్ష 35వేల రూపాయలు వెచ్చించి నిర్మించిన స్వాముల సన్నిధానం అన్నదాన షెడ్‌ను ఆదివారం నర్సింంహా రెడ్డి ప్రారం భించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎరుగండ్లపల్లి గ్రామాభివృద్దే తన లక్ష్యమని అన్నారు. అనంతరం గ్రామం లోని లబ్దిదారులకు మంజూరు అయిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆంజనేయ, శివ స్వాములు,తదితరులు పాల్గొన్నారు.

## తేమ పేరుతో కొర్రీలు పెట్టకుండా కొనుగోలు చేయాలి

**చండూరు,3నవంబర్,ప్రభాతవార్త:** ఆదివారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి నల్లగొండ జిల్లాలో ఇటు వరిధాన్యం,అటు పత్తి పంట పూర్తిగా తడిసిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారని ,తేమ పేరుతో కాలయాపన చేయకుండా రైతులు పండించిన పంటలను వేగవంతంగా కొనుగోలు చేయాలని బిజెపి కిసాన్ మోర్చా నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకటేశ్వర్లు సంబందిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఆదివాంర చండూరు,నాంపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు సెంటర్‌లను, అదేవిదంగా పత్తి పంటలను కాసాల సందర్శించి పరిశీలించారు.అనంతరం గుండ్రపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు సెంటర్‌ల్లో ఇక్కడి రైతులతో కలిసి ఆయన మాట్లాడారు.జిల్లాలో వరి,పత్తి కొనుగోలు కేంద్రాలను అధికారులు అట్టహాసంగా ప్రారంభించారేకానీ కొనుగోలు మరిచారన్నారు.



# స్వాతంత్ర్య పోరాటంలో సిపిఐ పాత్ర ఘనం

– నల్లగొండలో డిసెంబర్ 30న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలి

– సిపిఐ జిల్లా సమితి సభ్యుడు బొడిగె సైదులు



**చిట్యాల రూరల్, నవంబర్ 3, ప్రభాతవార్త:** దోపిడి లేని వ్యవస్థ, సమ సమాజ స్థాపన కోసం జరిగిన నాటి స్వాతంత్ర్య పోరాటంలో అగ్రభాగంలో నిలిచిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పాత్ర గర్వించదగినదని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు బొడిగె సైదులు అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఆపార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1925 డిసెంబర్ 26వ తేదిన కాన్పూర్‌లో ఆవిర్భవించిన సిపిఐ నాటి బ్రిటిష్ ప్రభుత్వంకు వ్యతిరేకంగా పోరాడి ఎన్నో నిర్భందాలు, కుట్రలను చేధించి, జైలు జీవితాలను అనుభవించి త్యాగాలు చేసిన గొప్ప చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని గుర్తు చేశారు. అదేవిధంగా తెలంగాణ ప్రాంతంలో దొరలు, భూస్వాములు, నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని సిపిఐ ముందుండి నడిపిన ఈ సాయుధ పోరాటంలో 4500 మంది అమరులు కాగా పేదలకు లక్షల ఎకరాల భూములను పంచిందని, వేలాది గ్రామాలను రజాకార్ల కబంధహస్తాల నుండి విముక్తి కలిగించిందని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో డిసెంబర్ 30వ తేదిన జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆపార్టీ నాయకుడు జిల్లా లింగస్వామి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం, నాయకులు బొడిగె బక్కశెట్టి, జిల్లా లక్ష్మయ్య, ఏర్పుల రాములు, సీమ అంజయ్య, జిల్లా యాదయ్య, రెడపాక రవి, పైళ్ళ శేఖర్, బొడిగె సతీష్, సీమ వెంకటేష్, బెదరకోట సైదులు, సర్గాల అశోక్, పామనుగుళ్ళ శివ, రత్నం లింగస్వామి, గరిషె శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ జీవితంలో సేవలే గుర్తుంటాయి

*చిట్యాల రూరల్, నవంబర్ 3, ప్రభాతవార్త:*

ఉద్యోగ జీవితంలో చేసిన సేవలే జీవితాంతం గుర్తుంటాయని మాన కొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన సివిల్ సర్జన్ డాక్టర్ మందుగుల విజయ్ కుమార్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి వారు ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు సమాజ సేవలో భాగస్వాము లవ్వాలని అన్నారు. వైద్యుడిగా విజయ్ కుమార్ గత 28 ఏళ్ళుగా రోగులకు చేసిన విశిష్ట సేవలను కొనియాడారు. చిట్యాల, చండూరు, సంస్థాన్‌నారాయణపురం, హయత్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేసి ఎందరో రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించారని తెలిపారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన విజయ్ కుమార్‌తో పాటు ఆయన సతీమణి ఆసుపత్రి సూపరిండెంట్ అలివేలును పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డెయిరీ డెవలప్మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, పిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్, ఎంపిటిసిల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్య యాదవ్, మాజీ సర్పంచ్‌లు సుంకరి యాదగిరి గౌడ్, కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సాగర్ల భిక్షం, సుంకరబోయిన నరసింహా తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్తు కమ్యూనిస్టులదే

*నార్కట్‌పల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త*



భవిష్యత్తు కమ్యూనిసుట్లదేనని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు.ఆదివారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆమనగంటి పెద వెంకన్న 15వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డితో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు.ప్రస్తుత బూర్జువ పార్టీలకు కాలం చెల్లనుందని, ప్రపంచం ఎర్రజెండా వైపు చూస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నేటివరకూ పూర్తి స్థాయిలో నేటికీ అమలు చేయలేదని, వెంటనే హామీలపు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని, వాటిని వేగంగా అమలు పరచాలని అన్నారు.రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలలో వేగవంతం చేయాలని, సిసిఐ కేంద్రాలలో పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.రైతు భరోసాను వెంటనే రైతుల ఖాతాలలో జయ చేయించాలని, బ్రాహ్మవెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించి కాలువలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.పార్టీ కొరకు పని చేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని అన్నారు.కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు ఎస్.ఆర్.వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మండల కమిటి సభ్యులు కల్లూరి యాదగిరి, జాల యాదమ్మ, ఆమనగంటి ఐలయ్య, దండు రవి, నరేష్, గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# శుద్ధజల కేంద్రాన్ని పున:ప్రారంభించాలని సంతకాల సేకరణ

: సిపిఎం

*చిట్యాల రూరల్, నవంబర్ 3, ప్రభాతవార్త:*



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని జాతీయ రహదారి సమీపంలో ఉన్న శుద్ధజల కేంద్రాన్ని వెంటనే పున:ప్రారంభించి, ప్రజలకు మంచినీటిని అందించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కమిటి సభ్యుడు మల్లం మహేష్ పాల్గొని మాట్లాడారు. శుద్ధజల కేంద్రంలో మరమ్మతులు చేసి నెలలు గడుస్తున్నా నీటి కనెక్షన్ ఇవ్వకపోవడంతో శుద్ధజలం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే అధికారులు స్పదించి శుద్ధజల కేంద్రాన్ని పున:ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అరూరి శ్రీను, గ్రామ కార్యదర్శి పంది నరేష్, నాయకులు నాతి వెంకటరామయ్య, సుర్కంటి మోహన్‌రెడ్డి, దేశబోయిన నరసింహా, ఆడెపు రమేష్, గడ్డం నర్సిరెడ్డి, నాతి కిరణ్, ఎంపల్ల లచ్చిరెడ్డి, మంకాల లింగయ్య, కూరాకుల బాలు, గోలి సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# ఆక్యుపంచర్ ఉచిత వైద్యం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

*నకిరేకల్ 03 ప్రభాతవార్త*



నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐకెపి సెర్ఫ్ ఉద్యోగుల (జెఏసీ) మరియు ఆనందో బ్రహ్మయోగ మండలి వారి ఆధ్వర్యంలో ఆక్యుప్రెజర్, ఆక్యుపంచర్ వైద్యంపై నిర్వహించిన ఉచిత అవగాహన సదస్సు మరియు చికిత్స కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూజర్ల శంబయ్య, నకిరేకల్ మున్సిపల్ చైర్మెన్ చెవిగోని రజిత శ్రీనివాస్‌గౌడ్, నాలుగవ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, మురారిశెట్టి కృష్ణమూర్తి, పండల రాఘవరెడ్డి, టీచర్ చర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లి యాదయ్య కవిత్వం రాషిలనే కాదు వాసిలోను గొప్పది

ఎమ్మెల్యే వేముల వీరేశం




**నకిరేకల్ 03 ప్రభాతవార్త** నకిరేకల్ మున్సిపాలిటీలో గల స్థానిక వినాయక ఫంక్షన్‌హాల్లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే వేముల వీరేశం. తెలుగు సాహిత్యంలో ఆస్తిత్వ పోరాటాల యుగం కవిగా జన్మించి తెలంగాణ నుంచి వృత్తికుల చైతన్యానికి ప్రగతిశీల తత్వానికి అక్షక రూప శిల్పిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు ప్రముఖ కవి డా.బెల్లి యాదయ్య ఎంతో ప్రసిద్ధుడని బెల్లి యాదయ్య కవిత్వం రాశిలోనే కాదు వాసిలోను గొప్పదని నా విద్యార్థి దశ నుంచి కవి యాదయ్యను గురువుగా ఆరాధిస్తున్నానని అన్నారు. ఆదివారం స్థానిక వినాయక పంక్షన్‌హాల్లో జరిగిన డా.బెల్లి యాదయ్య సాహిత్య పరామర్శ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి వీరేశం మాట్లాడారు. విప్లవాల పురిటిగడ్డయినా నకిరేకల్ వారసత్వాన్ని కొత్త తరానికి అందిస్తున్న డా.బెల్లి యాదయ్య ఉదారినాగదాసు పురస్కారాన్ని అందుకోవడం ఆనందదాయకమని, ప్రభుత్వ పరంగా గుర్తింపు రావాల్సిన అవసరం డా.బెల్లి యాదయ్య కవిత్వానికి ఉందని అన్నారు. పరిశోధక విద్యార్థి హైకోర్టు అడ్వకేట్ విప్లవ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఒకరోజు సాహిత్య పరామర్శ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య యువ పురస్కార గ్రహీతలు తగుళ్ల గోపాల్, పల్లిపట్టు నాగరాజు, పరిశోధకులు ఇమ్మడి మహేందర్, డా.సాగర్ల సత్తయ్య, పేర్ల రాము, ఏ.విజయ్‌కుమార్ బెల్లి యాదయ్య కవితా సంపుటాలపై పరిశోధన పత్రాలను సమర్పించారు. అతిథులుగా విచ్చేసిన ప్రజా రచయిత దేవేంద్ర మాట్లాడుతూ బెల్లి యాదయ్య విశిష్ట కవి మాత్రమే కాదు గొప్ప బోధనాశాస్త్రవేత్త అని అన్నారు. అధ్యాపక సంఘ నాయకుడు సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ బెల్లి యాదయ్య విలువైన కవిత్వం రాశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉద్యానాధికారి విద్యాసాగర్, పాటల వెంకన్న, గోనారెడ్డి, సూర్యకుమార్, క్రాంతి, సురేందర్, వెంకట్, గోపి, చిన్నా, సత్తయ్య, సినీ నిర్మాత జనార్ధన్, ఇంద్రసేనారెడ్డి, బెల్లి యాదయ్య సాహిత్య కళా మిత్రులు, అధ్యాపకులు, పరిశోధకులు, తెలుగు విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాలెం అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం చివర బెల్లి యాదయ్య సాహిత్య వ్యాసాల సంపుటి పదార్థం గ్రంథాన్ని వేముల వీరేశం ఆవిష్కరించారు.

## మధ్య దళారీలకు ధాన్యాన్ని అమ్మి రైతులు నష్టపోవద్దు

### -ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య

*గుండాల ప్రభాతవార్త:*

ఆరగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని మధ్య దళారీలకు అమ్ముకొని రైతులు నష్టపోవద్దని ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని వెల్మజాల, గుండాల, వస్తా కొండూరు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్ధేశించిన మద్దతు ధర పొందేందుకు రైతులు పండించిన ధాన్యాన్ని శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన సెంటర్‌లో ఆయా శాఖలు చెందిన వారు రైతులకు అందుబాటులో ఉండి రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేసి రైతులకు మద్దతు ధర అందే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లింగాల భిక్షం, మాజీ ఎంపీపీ నూనె ముంతల వెంకటేశ్వర్లు, రావుల హరితదేవి, సిసి బ్యాంక్ సీఈఓ నాగయ్య, ఆర్ఐ అనసూయ, ఎపీఎం ఆంజనేయులు, సింగిల్ విండో డైరెక్టర్లు పొన్నగాని అంజయ్య, గోల్కొండ సువర్ణ, అంగిడి బక్కయ్య, పాలడుగు చిన్న ఐలయ్య, నాయకులు ఏలూరు రామ్ రెడ్డి, పొడిచేటి వెంకన్న, అన్నపర్తి నరసింహ, అన్నపర్తి యాదగిరి, బట్టు కొండలరావు, మైస రమేష్, మండల వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి: ఏడీఈ శ్రీకాంత్

*రామన్నపేట, నవంబరు3 ప్రభాతవార్త*

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందిస్తూ వారి విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఏ.డీ.ఈ శ్రీకాంత్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని స్దానిక విద్యుత్ కార్యాలయంలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల దినోత్సవంలో ఆయన పాల్గొని వినియోగదారులతో మాట్లాడారు. విద్యుత్ వ్యవసాయ పంపుసెట్ల వినియోగ సామర్ధ్యం పెంపుకోసం ఐ.ఎస్.ఐ ప్రమాణాలు కలిగిన పంపుసెట్లు, కెపాసిటర్లు వాడాలని సూచించారు. విద్యుత్ పొదుపుగా వాడుకుంటూ భద్రతా చర్యలు పాటిస్తూ విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహజ్యోతి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ కోటేశ్వర్‌రావు, ఏ.ఓ.డి మోతీరామ్, సబ్ఇంజనీర్లు నిఖిత బాలగోని మత్స్యగిరి, సిబ్బంది గంగుల సోమేశ్వర్‌రెడ్డి, మామిండ్లపల్లి నటరాజ్ వినియోగదారులు పాల్గొన్నారు.




## రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

### పాలడుగు నాగార్జున సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

*నల్లగొండ, నవంబర్ 03, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం నల్లగొండ మండలం కమిటీ సమావేశం దొండ కృష్ణారెడ్డి అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవనంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వం 6 గ్యారంటీలు ఇచ్చి అమలు చేయడంలో విఫలము చెందుతుందని అన్నారు. ఉచిత బస్సు మినహా ఏ ఒక్క వాగ్దానం పూర్తి స్థాయిలో అమలు చేయని పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. కనీసం రేషన్ కార్డులు పెన్షన్లు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూలే పరిస్థితి ఉందని అన్నారెడ్డి గూడెం అప్పాజీపేటలో వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఇచ్చిన వాగ్దానాలైనా ప్రతి మహిళకి 2500 రూపాయలు ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేసి నల్గొండ మండలంలో పిల్లకాలువల ద్వారా ప్రతి ఎకరానికి నీరు అందించాలని డిమాండ్ చేశారు. చందనపల్లి గ్రామానికి దగ్గరలా ఏర్పాటు చేసిన చెత్త డంపింగ్ యార్డు వెంటనే తొలగించాలని కోరారు. ఎన్నికలలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి తొలగిస్తామని వాగ్దానం చేశారని, కానీ నేటికీ అమలుకు నోచుకోవడం లేదని తెలిపారు. దీనివలన రామారం, చందనపల్లి, పానగల్లు, సురారం, రామారం గ్రామాల ప్రజలు అనారోగ్యాలకు గురైన పరిస్థితి ఉందన్నారు. కుక్కలు, దోమలతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఐకెపి కేంద్రాలు ప్రారంభించారు. కానీ గింజ ఒడ్లు కొనే పరిస్థితి లేదన్నారు. వెంటనే కొనుగోలు ప్రారంభించాలని అన్నారు. మండలంలో లింకు రోడ్లను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, సిపిఎం మండల కార్యదర్శి నలుపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు దొండ కృష్ణారెడ్డి, కొండ వెంకన్న, పోలే సత్యనారాయణ లింగస్వామి, కోట్ల అశోక రెడ్డి, బొల్లు రవీందరు, మానుపాటి ఎల్లయ్య, కుడతల భూపాలు, కందె యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



## రైతులను పట్టించుకోని కాంగ్రెస్ సర్కారు

### నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*కట్టంగూర్,నవంబర్ 3,ప్రభాతవార్త*

రైతులను పట్టించుకోకుండా నిండా ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు. ఈమేరకు ఆదివారం ఆయన మండలంలోని అయిటీపాముల గ్రామంలో గల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా పలువురు రైతులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని కొనుగోలు కేంద్రంలోగల నిర్వాహకులతో మాట్లాడారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేసే పరిస్థితి ఈ ప్రభుత్వానికి లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో రోజులతరబడి ఉంచినా కూడా కొనుగోలు చేయకుండా అరిగోసలు పెడుతుందని విమర్శించారు. తెలంగాణలో ఎక్కడ కూడా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఒక్కశాతం కూడా ఈ ప్రభుత్వం కొనలేదని, కేవలం ఎమ్మెల్యేలు ఏదో మొక్కుబడిగా గ్రామాల్లో ధాన్యం కొనుగోలు చేసినట్టు రిబ్బన్ కటింగ్‌లు చేసి ఫోటోలకు ఫోజులు ఇస్తున్నారని విమర్శించారు. అకాలవర్షాలతో అన్నదాతలు ధాన్యం తడిస్తే పట్టించుకునే నాథుడే కరువయ్యాడని, రోజులతరబడి కేంద్రాల్లో ఉంచడంతో వర్షాలకు తడిసి ముద్దయిపోతున్నాయన్నారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కానీ, కొనుగోలు కేంద్రాలను కానీ ఇప్పటివరకు ఏ ఒక్క అధికారి కూడా సందర్శించిన దాఖలాలు లేవని, జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్న కూడా కనీసం సమీక్షా సమావేశం నిర్వహించలేని చిరుమర్తి విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయడంలేదని రైతులు మళ్ళీ ఆ ధాన్యాన్ని మిల్లర్లకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు క్షమాపణ చెప్పిఎన్నికల్లో చెప్పిన విధంగా అన్నిరకాల పంటలకు రూ.ఐదువందల బోనస్ ఇవ్వాలని, ఇప్పటికే రైతులకు బకాయిఉన్న రైతు రైతుబంధు, భరోసానిధులను వారి ఖాతాల్లో జమ చేయాలని చిరుమర్తి డిమాండ్‌చేశారు. కేసీఆర్‌గారి ప్రభుత్వంలో రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి ఒక్క రోజులోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేశామని కానీ నేడు చేతకాని ఈదద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలని చిరుమర్తి డిమాండ్ చేశారు. లేనిఎడల బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన ఉండి వారి తరపున ఉద్యమిస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి వెంట మాజీ జడ్పీటిసి తరాల బలరామ్, మాజీ వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, బిఆర్ఎస్ మండలపార్టీ ప్రధాన కార్యదర్శి వడ్డె సైదిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బెల్లి సుధాకర్, నల్లమాద సైదులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కత్తుల నరేందర్, తిరుమల్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, ముక్కెర ప్రభాకర్, తాటిపాముల శేఖర్, బొజ్జ హరినాథ్, గద్దపాటి ఎల్లేష్ పాల్గొన్నారు.



## రక్తం, రక్తదానం విలువ స్వయంగా తెలుసుకున్నాను

### -సాయం, సేవలతో జీవితానికి సార్ధకత
### -జీవితకాలంలో 400 సార్లు రక్తదానం చేస్తా
### -102 సార్లు రక్తదానం చేసిన మేక వెంకటేశ్వర్‌రెడ్డి

*రాజాపేట, నవంబర్ 3 ప్రభాతవార్త :*

ప్రమాదం జరిగిన సమయంలో రక్తం అవసరమైన సమయంలో రక్తం, రక్తదానం విలువ తెలుసుకున్నాను. అప్పటి నుండి రక్తదానం చేస్తూ తెలిసిన వారితో రక్తదానం చేయిస్తున్నాను. ఇప్పటికే 102 సార్లు రక్తదానం చేశాను. 400 సార్లు రక్తదానం చేస్తాను. సేవ, సాయంతోనే జీవితానికి సార్ధకత ఉంటుందని రాజాపేట మండలం నమిల గ్రామానికి చెందిన రైతు మేక వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. 19 సంవత్సరాల నుండి ఇప్పటి వరకు 102 సార్లు రక్తదానం, ప్లేట్లెట్స్ అందజేసిన మేక వెంకటేశ్వర్‌రెడ్డి తోటి స్నేహితులు, బంధువులు, ఆప్తులు తెలిసిన వందలాది మందితో రక్తదానం, ప్లేట్లెట్స్ అందించారు. మేక వెంకటేశ్వర్‌రెడ్డి లాంటి గొప్ప వ్యక్తి రాజాపేట మండలంలోని నమిల గ్రామంలో ఉండడం గర్వకారణమని జర్నలిస్టులు, పలు గ్రామాల పెద్దలు, ప్రజలు, అధికారులు, ఉద్యోగులు, అన్ని పార్టీల నాయకులు ప్రశంసించారు. వ్యవసాయ సేద్యం చేస్తున్న రైతు వెంకటేశ్వర్‌రెడ్డి తెలిసిన వారికి, ఫోన్ చేసిన వారికి, ఆసుపత్రులలో రక్తం అవసరమైన వారికి వెంటనే వెళ్లి రక్తదానం చేస్తూ అవసరమైన గ్రూపు రక్తాన్ని కూడా తోటి వారితో వెంకటేశ్వరరెడ్డి రక్తదానం చేయించారు. ఉస్మానియా హాస్పిటల్, నిమ్స్, కిమ్స్, సన్‌షైన్, యశోద సికింద్రాబాద్, యశోద మలక్‌పేట, లకిడికపూల్, ఆవేర్ గ్లోబల్ హాస్పిటల్, జీవధార, రెడ్ క్రాస్, బాలాజీ, బసవతారకం, చిరంజీవి బ్లడ్ బ్యాంక్, కేర్ హాస్పిటల్స్, జనగాం రెడ్ క్రాస్, భువనగిరి జిల్లా ఆసుపత్రి, కీర్తిలాల్ జువెలర్స్, సోమాగూడలో బ్లడ్ డోనేషన్ క్యాంపులో ఒకసారి, రాందేవరావ్ మెమోరియల్ ట్రస్టు హాస్పిటల్, ఆర్వీఎం హాస్పిటల్, కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులో ఉన్న చిన్నాసుపత్రుల్లో, పోలీసుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని పలుమార్లు కరోనా ఫస్ట్, రెండవ విడతలో తన స్నేహితులతో కలిసి యాదగిరిగుట్ట లక్ష్మి నరసింహాస్వామి ఫంక్షన్ హాల్‌లో పలుమార్లు, ఎక్కువ మొత్తంలో సెయింట్ థెరిస్సా ఆసుపత్రి, ఎర్రగడ్డ ఆసుపత్రిలో, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో బ్లడ్ డోనేషన్ క్యాంపులో ఎక్కువ మొత్తంలో రక్తదానం చేశారు. ఇందులో తన స్వార్ధం కూడా ఉందని, ఇప్పటి వరకు సంపత్ అనే వ్యక్తి 294 నాలుగు సార్లు రక్తం ఇచ్చి ప్రపంచ రికార్డు గిన్నిస్ బుక్‌లో సొంతం చేసుకున్నాడని వివరిస్తూ ఇప్పుడు తన వయస్సు 45 సంవత్సరాలు కాగా, సుప్రీం కోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం 65 సంవత్సరాల వయస్సు వచ్చేంత వరకు రక్తదానం చేయవచ్చని గుర్తు చేశారు. ఈ విషయాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ పిచ్చిరెడ్డి ద్వారా కూడా తెలుసుకున్నట్లు చెప్పారు. భగవంతుడు ఆయుష్షు ప్రమాణం కల్పిస్తే 65సంవత్సరాల లోపు మొత్తంగా 400 సార్లు రక్తదానం చేయాలని తన ఆకాంక్షగా మేక వెంకటేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు.



## చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

రామన్నపేట 03 ప్రభాతవార్త

రామన్నపేట మండలంలోని తుమ్మలగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్. రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని యాదాద్రి భువనగిరి కలెక్టర్ ఎం.హనుమంతరావు అన్నారు. ఆదివారం మండలంలోని తుమ్మలగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. రైతులు ధాన్యాన్ని కావాల్సిన తేమ శాతం వచ్చే వరకు అన్ని రకాలుగా రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్‌రెడ్డి, స్థానిక తహసీల్దార్ లాల్ బహదూర్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు శోభ, రాజేష్, వ్యవసాయ శాఖ సిబ్బంది, ఐకెపి ఎపిఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## కవులను, కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయం

### -ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

### -గడ్డం సమ్మయ్యకు జీవన సాఫల్య పురస్కారం

గుండాల ప్రభాతవార్త:

ఆదరణ లేక మరుగున పడిపోతున్న కళా సంస్కృతి సంప్రదాయాలను ప్రోత్సహించడానికి అమ్మయాది పెండె ఫౌండేషన్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో అమ్మ యాది పెండె ఫౌండేషన్



13 వార్షికోత్సవం పురస్కరించుకొని ఆదివారం జరగిన కార్యక్రమంలో ముఖ్యఅతిదిగా సిందు యక్షగాన కళాకారుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్యకు అమ్మయాది పెండెం ఫౌండేషన్ సాపల్య జీవన పురస్కారం అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం అమ్మ యాది పెండె ఫౌండేషన్




ఆధ్వర్యంలో కళాకారులు, కవులను ప్రోత్సహించే విధంగా గ్రామీన ప్రాంతంలో వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఈ సందర్భంగా అవార్డులు అందజేయడం అభినందనీయమని కొనియాడారు. పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు లక్ష్మీ సత్యనారాయణ కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయత్రి రాపోలు స్వామి, డిప్యూటీ డైరెక్టర్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ బల్లపద్మ, మోత్కూర్ ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ నూనెల వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుమ్మరి కుంట్ల రాజరత్నం, రాపోలు అశోక్, ముత్యం గోపాల్, మారోజు యాదగిరి, కవులు, కళాకారులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులపై చర్యలేవి

కోదాడ టౌన్ ప్రభాతవార్త:

కోదాడ ఎక్సైజ్ కార్యాలయ పరిధిలో బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయ పరిధిలో 24 వైన్స్‌లు అనుమతి పొందగా ఒక కోదాడ పట్టణంలోని 11 వైన్స్ కొనసాగుతున్నాయి. మొగిలిన దుకాణాలు కోదాడ రూరల్, చిలుకూరు, మునగాల, నడిగూడెం, అనంతగిరి మండలాల్లో కొనసాగుతున్నాయి. ఆయా గ్రామాలలో నిరర్వహిస్తున్న అక్రమ మద్యం విక్రయ కేంద్రాలకు వైన్స్ నిర్వాహకులు పూర్తి హామీ ఇవ్వడంతో ఈ దందా కొనసాగుతుంది. వైన్స్‌ల నుండి ప్రతి క్వార్టర్‌పై రూ.20 నుండి రూ.30 వరకు వసూలు చేస్తుండగా గ్రామాల్లోని బెల్ట్ షాపుల నిర్వాహకులు అదనంగా మరో రూ.20 జోడిస్తూ మద్యపాన దారుల నుండి వసూలు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వివిధ పనుల నిమిత్తం పట్టణంలో వచ్చిన శ్రామికులు తిరిగి ఇంటికి చేరుకునే క్రమంలో వివిధ ప్రాంతాలలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నందున పట్టణంలో కాకుండా తమ గ్రామాలలోనే మద్యం తీసుకోవాలని నిర్ణయించుకోవడంతో గ్రామాలలోని ప్రతి అక్రమ మద్యం విక్రయ కేంద్రాలు భారీ ఎత్తున ప్రజలను ఆర్థికంగా నష్టపెడుతున్నాయి. సదరు వైన్స్ నుండి ఎక్సైజ్ కార్యాలయానికి నెలవారీగా రూ.25వేల నుండి 30 వేల వరకు అందుతున్నందున ఆయా వైన్ నిర్వాహకులు బెల్ట్ షాప్ నిర్వాహకులకు భరోసా ఇస్తున్నారన్న ఆరోపణలు వినపడుతున్నాయి. దీనికి అధికారుల తీరే బలం చేకూర్చే విధంగా కొనసాగుతుంది. గడిచిన జనవరి నుండి అక్టోబర్ వరకు ఎక్సైజ్ కార్యాలయ పరిధిలో 8 బెల్ట్ షాపులపై చర్యలు తీసుకున్నట్లు అధికారులు అనుమానాలకు అవకాశం కల్పిస్తుంది. దీనితోడు ప్రతి వైన్స్ నందు నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూమ్ నిర్వహిస్తూ కూల్ డ్రింక్‌లు, వాటర్ బాటిల్, గ్లాసులు అధిక ధరలకు విక్రయిస్తూ మద్యం ప్రియులపై భారం మోపుతున్నారన్న ఆరోపణ వినిపిస్తున్నాయి. కోదాడ పట్టణంలో అధికారికంగా 11 మద్యం దుకాణాలు ఉండగా అనధికారికంగా సుమారు 150పైగా అక్రమ మద్యం విక్రయ కేంద్రాలు కొనసాగుతున్న అధికారుల దృష్టికి రాకపోవడం విడ్డూరమని పలువురు విమర్శిస్తున్నారు. ఎక్సైజ్ కార్యాలయ సమీపంలో సుమారు 8కిపైగా బెల్ట్ షాపులు ఉన్నప్పటికీ నిత్యం రాకపోకలు జరుగుతున్న అధికారులకు కానీ సిబ్బందికి గాని కల్పించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. గ్రామాలలో అక్రమ మధ్య విక్రయ కేంద్రాలపై చర్యలు తీసుకుంటామన్న నేతల హామీలతో పాటు నిత్య విధులు నిర్వహించవలసిన అధికారులు తీరుతో గ్రామాలలో అక్రమ మధ్య విక్ర కేంద్రాలు జోరుగా కొనసాగుతున్నాయి. దీంతో పలు సందర్భాలలో శాంతి భద్రత సైతం కొరవడిన సంఘటనలు ఉన్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.




# సమగ్ర సర్వే నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

### .-జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి ప్రభాతవార్త:

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఇంటింటా సమగ్ర సర్వే ఈనెల 6న ప్రారంభించి, 15 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 2,47,354 ఇళ్లు, 1938 మంది ఎన్యూమరేటర్ల నియామకం చేయడం జరిగిందని, పీఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లతో సర్వే పూర్తిస్థాయిలో చేయించడం జరుగుతుందన్నారు. సర్వే పూర్తయిన ప్రతీ ఇంటికి స్టిక్కర్ వేయాలని, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా జిల్లాలోని అన్ని ఇళ్లను సర్వే చేయిస్తారని, జిల్లాలో 2,47,354 ఇళ్ల సర్వే కోసం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఇతర శాఖల సిబ్బందితో కలిపి 1938 మందిని నియమించడం జరిగిందన్నారు. ప్రధాన, ఉప ప్రశ్నలతో కలిపి మొత్తంగా 75 అంశాలపై వివరాలు సేకరిస్తారని, ఏ రోజుకారోజు మండల స్థాయిలో వివరాలను ఆన్‌లైన్ చేయనుండడంతో ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న వారు, ఇంకా మిగిలిన అర్హుల వివరాలు లెక్క తేలుతుందన్నారు. 2011లో జన గణన జరిగిందని, 2014లో సమగ్ర కుటుంబ సర్వే జరిగిందని, మళ్లీ 10 ఏళ్లకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటి సర్వే చేయిస్తోందని, జిల్లాలో ఇళ్లలను 6,7,8వ తేదీల్లో గుర్తిస్తారన్నారు. ఆ తర్వాత 9వ తేదీ నుంచి ఎన్యూమరేటర్లు క్షేత్ర స్థాయికి వెళ్లి సర్వే మొదలుపెడతారన్నారు. జన గణన సమమయాన చేసినట్లుగా 150 ఇళ్లను ఒక ఎన్యూమరేషన్ బ్లాక్(ఈబీ)గా తీసుకుంటున్నారని, ఒక్కొక్కరు రోజుకు పది ఇళ్ల చొప్పున పదిహేను రోజుల్లో 150 ఇళ్ల సర్వే పూర్తి చేయాలని, పాత జనాభా లెక్కల ప్రకారమే ఈబీలను పరిగణనలోకి తీసుకున్నామని, జనాభా పెరిగినందున ఎన్యూమరేషన్ బ్లాక్‌లోనే 250 ఇళ్లు ఉంటే మొదటి 150 ఇళ్లకు ఒకరు, మిగతా 100 ఇళ్లకు ఇంకో ఎన్యూమరేటర్‌ను నియమించి దీనిని 100/ఏ, 100/బీగా గుర్తిస్తామన్నారు. సర్వేకు ప్రాథమిక పాఠశాలల నుంచి 1249 మంది ఉపాధ్యాయులను తీసుకున్నామన్నారు. ఒక పూట పాఠశాలకు వెళ్లి మధ్యాహ్న భోజనం అనంతరం సర్వేలో పాల్గొనాలని, అంగన్వాడీ టీచర్లు, సీఆర్పిలు, వీఓఏలు, పంచాయతీ కార్యదర్శులు ఇతర శాఖల సిబ్బంది ఉంటారన్నారు. 2011 జన గణన ప్రకారం జిల్లాలో 1746 ఎన్యమరేషన్ బ్లాక్‌లు ఉన్నాయి. ప్రస్తుత జనాభా ప్రకారం 1800 బ్లాక్‌లు వచ్చాయన్నారు. పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్వైజర్ చొప్పున 194 మందిని కేటాయించమని, అదేవిధంగా జిల్లాలోని 17 మండలాలకు ప్రతి మండలానికి ఎండిఓను నోడల్ అధికారిగా, ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందన్నారు. జిల్లాలోని 6 మున్సిపాలిటీలకు మున్సిపల్ కమిషనర్‌లను నోడల్ అధికారిగా నియమించడం జరిగిందన్నారు.

## మాలదారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం

హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 3:

హాలియా మున్సిపాలిటీలోని రామాలయంలో అదివారం మాలదారణ స్వాములకు నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అయ్యప్పస్వామికి నైవేద్యం సమర్పించి గురుస్వాములు, మాలాదారణ స్వాములందరితో కలిసి అయన బిక్ష చేశారు. అదే విధంగా గురుస్వామి మేడేపల్లి మోహన్‌రావు మాట్లాడుతూ 41 రోజుల దీక్షలో ఉన్న స్వాములందరికి ప్రతి రోజు రామాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అయ్యప్ప, అంజనేయ, శివ మాలల స్వాములు, అలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## దైవభక్తితోనే మానసిక ప్రశాంతత

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్,నవంబర్ 3,ప్రభాతవార్త

దైవభక్తి,ఆధ్యాత్మిక చింతనతోనే ప్రతి ఒక్కరిలో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగివుండాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ఇస్మాయిల్‌పల్లిలో జరిగిన శ్రీకంఠమహేశ్వరస్వామి ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ



నిర్వాహకులు ఎమ్మెల్యే వీరేశాన్ని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, ఇస్మాయిల్‌పల్లి మాజీ సర్పంచి పులిగిల్ల అంజయ్య, నార్కట్‌పల్లి మాజీ జడ్పీటిసి దూదిమెట్ల సత్తయ్యయాదవ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మాద లింగస్వామిగౌడ్, మాద సైదులు, పెద్దఎత్తున్న గౌడ కులస్తులు పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**బంటు వెంకటేశ్వర్లు**

*మిర్యాలగూడ, నవంబర్ 3 ప్రభాతవార్త*

మిర్యాలగూడ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని జాతీయ పార్టీ క్రమశిక్షణ కమిటి సభ్యులు,నియోజకర్గ ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు కోరారు. అదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదులో పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశంపార్టీలోని ప్రతి కుటుంబానికి అండగా ఉండేందుకు ప్రమాద భీమా రూ. 2లక్షల నుండి 5లక్షలకు పెంచడం జరిగిందని పేర్కొన్నారు. బడుగు బలహీనవర్గాల ప్రజల కోసం తెలుగుదేశం పార్టీ



పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్, నసీరోద్దీన్‌బాబా, ఏచూరి అనంతరాములు, గోపాలకృష్ణ, జయరాజ్,చవల వెంకటేశ్వర్లు, గర్దాస్ ప్రభాకర్, శంకర్‌రావు, కాంతాచారి, వెంకట్‌రెడ్డి, నవీన్, సైదులు, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే టిజెఏ జర్నలిస్ట్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జయప్రదం చేయాలి

**- టిజెఏ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె.సైదా**

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 3 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఉర్దు ఘర్ (షాదీఖానా)లో సోమవారం జరిగే తెలంగాణ జర్నలిస్ట్‌ల అసోసియేషన్ (టిజెఏ) రాష్ట్ర కార్యవర్గ సమావేశంనుజయప్రదం చేయాలని టిజెఏ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె. సైదా అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో జరిగిన విలేకరుల



సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం ఏర్పాటు చేయబడిన టిజెఏ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని అన్ని జిల్లాల జర్నలిస్ట్ నాయకులు, రాష్ట్ర కార ్యవర్గ సభ్యులు సమావేశంలో పాల్గొనా లని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జర ్నలిస్ట్ అక్రిడేషన్ కార్డుల సమస్యలు, ఇండ్ల స్థలాలు మొదలైన విషయాలను చర్చించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు హాజరు కావాలని కోరారు.

## బిసిలకు దామాషా ప్రాతిపదికన పదవులు ఇవ్వాలి

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 3 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు జనాభా ప్రాతిపదికన పదవులు, నిధులు కల్పించి వారి అభ్యున్నతికి పాటుపడాలని బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాల శ్రీనివాస్‌నాయుడు అన్నారు. ఆదివారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో జరిగే బిసి గర్జన సభకు తరలివెళుతూ ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని బిసి కులాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న బిసి విద్యార్థుల స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్లు



వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, ఉపాధ్యక్షులు చేపూరి నర్సింహాచారి, 19వ వార్డు ఇంఛార్జ్ మేకల వెంకటేశ్వర్లు, యువజన నాయకుడు కొట్టు శేఖర్‌లు పాల్గొన్నారు.

## తెలంగాణకు రేవంత్‌రెడ్డే అఖరి సిఎం

**-బిసిలకు రాజ్యాధికారమే లక్ష్యం**

**-మిర్యాలగూడ బిసి గర్జనలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**

*మిర్యాలగూడ, నవంబర్ 3 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రానికి రెడ్డీ సామాజిక వర్గ నుండి రేవంత్‌రెడ్డి చివరి ముఖ్యమంత్రిఅని శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న అన్నారు. అదివారం మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపులో నిర్వహించినబిసి గర్జన బహిరంగ సభలో మాట్లాడారు. 60శాతం జనాభా ఉన్న బిసిలను70ఏళ్లుగా రాజకీయంగా అణగదొక్కుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. బిసిలంతా ఐక్యమయ్యే రోజులు వచ్చాయని, త్వరలోనే తెలంగాణబిసి రాజ్యం రాబోతుందని చెప్పారు. విద్య, ఉద్యోగాలలో బిసిలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. బిజెపి పదిశాతం ఈడబ్ల్యూఎస్‌కోటా తెచ్చి బిసిల ఉద్యోగాలు కొల్లగొట్లగా తెలంగాణ ప్రభుత్వం జీవో 29 తెచ్చి బిసిలకు మరింత నష్టం కలిగిస్తుందన్నారు. బిసిలకు అన్యాయం చేస్తే అగ్రకుల రాజకీయ నాయకులను సమాధి చేయడమే లక్ష్యంగా ఉద్యమం కొనసాగుతుందన్నారు. విద్యా ఉద్యోగం రాజకీయ ప్రాధాన్యత బిసిలకుబిక్ష కాదని అది హక్కు అని సాధించుకున్నంత వరకు బిసిలు ఉద్యమాలు చేయాలన్నారు. బిసిల తెలంగాణగా మారుతుందన్నారు.నల్లగొండ జిల్లాలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క అగ్రకుల నాయకున్ని తెలవనివ్వబోమని హెచ్చరించారు. మిర్యాలగూడలో 15మందిఎమ్మెల్యేలుగా పనిచేశారని, ఇప్పటి వరకు ఒక్కరు కూడా బిసిలు ఎమ్మెల్యే కాలేదని ఇక్కడ ఉన్న



బిఎల్ఆర్ చివరి ఎమ్మెల్యేగా అని అన్నారు. బిసి బిడ్డలకు ఏ చిన్న అన్యాయం జరిగిన ఊరుకోబోమని, ఏ చిన్న సమస్య వచ్చినా తనను సంప్రదించాలని కోరారు. భవిష్యత్‌లో రాష్ట్రంలోని119 నియోజకవర్గాల్లో బిసిల సభ నిర్వహిస్తామని చెప్పారు. నల్లగొండ, సూర్యాపేట, భువనగిరిలో బిసిల సమరశంఖం నిర్వహిస్తామని తెలిపారు. బిసి జేఎసి కో-కన్వీనర్ తమ్మబోయిన అర్జున్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శాసనమండలి మాజీ డిప్యూటి ఛైర్మన్ నేతి విద్యాసాగర్, ఎమ్మెల్సీలు పూల రవీందర్, అకుల లలిత, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, బిపి మండల్ మనవడు సూరజ్‌మండల్‌యాదవ్, మాజీ ఐఎఎస్ చిరంజీవులు, నేతి విద్యాసాగర్, వట్టె జానయ్య, చెరుకు సుధార్, పిల్లి రామరాజు, అంజలియాదవ్, అకుల లలిత, తండు సైదులుగౌడ్, కోల సైదులుముదిరాజ్, తిరుమలగిరి అశోక్,సర్నాల వెంకన్నయాదవ్, గుడిపాటి కోటయ్యయాదవ్, బొలిశెట్టి గంగాధర్(తిలక్), పసుపులేటి నరేంద్రస్వామి, కట్టెబోయిన శ్రీనివాస్,గాదగోని మహేష్,చిలుకల మురళీయాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఇంటికి సర్వే స్టిక్కర్లను అంటించాలి

*మేళ్లచెరువు నవంబర్ 3 ప్రభాతవార్త*



మండలంలోని 14 గ్రామ పంచాయితీల పరిధిలో గల గ్రామాల్లో ఆదివారం 2వ రోజు జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే స్టిక్కర్లు అంటించే కార్యక్రమాలను త హసిల్దార్ పోలేని జ్యోతి, ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, ఎంఈవో కాకుమాను వెంకటరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటికి తప్పనిసరిగా సర్వే స్టిక్కర్లు అంటించాలని, ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. గ్రామ పంచాయతీల కార్యదర్శులు, సర్వే సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన ఘనంగా ఆకాశ దీపోత్సవం

*మేళ్లచెరువు నవంబర్ 3 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం కార్తీక మాసోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఆకాశ దీపోత్సవములు, కార్తీక అర్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనుల, గుడి సేవలు, విశేష పూజలు, దీప ప్రార్ధనలు శాస్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమాల్లో నరగిరినాధుని రంగ భట ్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనా ్నరు.

## రేణిగుంట ఐకేపీ సెంటర్‌లో ధాన్యం చోరీ

*రాజాపేట, నవంబర్ 3 ప్రభాతవార్త :*

రాజాపేట మండలం రేణిగుంట గ్రామ పరిధిలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి రైతు బొద్దుల చంద్రయ్య వద్ద రాశి నుండి సుమారు రెండు క్వింటాలకు పైగా ధాన్యం చోరీకి గురైంది. ఐకేపీ కేంద్రం నిర్వాహకులు, పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించారు. వివరాలు నమోదు చేసుకున్నారు. గత ఏడాది కూడా ఐకేపీ కేంద్రం నుండి కాంటా వేసిన ధాన్యం బస్తాలు చోరీకి గురైనట్లు రైతులు చెబుతున్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ

*త్రిపురారం,3నవంబర్,ప్రభాతవార్త:*

త్రిపురారం మాజి ఎంపిపి అనుముల పాండమ్మ భర్త,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డిని ఆదివారం నాగార్జున సాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల కత్తిపోట్లకు గురి అయి హైద్రాబాద్‌లో చికిత్స పొందుతూ ఇంటికి చేరకున్న బాధితుడిని ఆయన పరామర్శించి యోగ క్షేమాలు ,ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి,నాయకులు అనుమల వెంకట్‌రెడ్డి,పిబి రవి,ఉన్నారు.

## విజయవంతమైన బిసి గర్జన..

**భారీగా తరలివచ్చిన బిసి శ్రేణులు..**

*మిర్యాలగూడ, నవంబర్ 3 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపు గ్రౌండ్‌లో నిర్వహించిన బిసి గర్జన బహిరంగ సభ విజయవంతమైంది. బిసిల ఐక్యత చాటేందుకుఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అధ్వర్యంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు వేలాదిగా బిసి కులాలకు చెందిన ప్రజలు, ఉద్యోగులు, మేధావులు సభకు హాజరయ్యారు. రిజర్వేషన్లలో బిసిలకు జరుగుతున్న అన్యాయాలు ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ కళాకారులు అటపాటల ద్వారా అవగాహన కల్పిస్తూ చైతన్యపరిచారు. సభ విజయవంతంకోరుతూ భారీ స్థాయిలో బిసి సంఘాల ప్రతినిధులు పట్టణంలో ప్లెక్సీలు ఏర్పాటు చేసి పండుగ వాతావరణం కల్పించారు. భారీ బహిరంగసభను తలపించేలా ఏర్పాటు చేసిన స్టేజి ప్రాంగణం బిసి ప్రముఖులతో నిండిపోయింది. ఎలాంటి అవాంచనీయ సంఘటన జరగకుండాపోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసిన ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. బిసి జెఏసి నాయకులు తమ్మడబోయిన అర్జున, కోల సైదులుముదిరాజ్,తిరుమలగిరి అశోక్‌లు జరిగిన సభలో పలువురు బిసి నాయకులు మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల అమలు అవశక్యతను గొంతెత్తి చాటారు. కులాలకతీతంగాబిసిలు సంఘటితమై రాజ్యాంగ కల్పించిన రిజర్వేషన్ ఫలాలు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలో ఓపెన్‌టాప్ వాహనంపైఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, నేతి విద్యాసాగర్, పిల్లి రామరాజుయాదవ్, వట్టె జానయ్యలు ప్రజలకు అభివాదం తెలుపుతూ భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు సర్నాల వెంకన్నయాదవ్, గుడిపాటి కోటయ్యయాదవ్, కట్టెబోయినశ్రీనివాస్,పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, రాపోలు పరమేష్, మారం శ్రీనివాస్, గంగుల బిక్షంయాదవ్, మహేష్, వుప్పాల సత్యం, ఈశ్వరాచారి, టి.వేణు, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, చిలుకల మురళీయాదవ్, బంటు వెంకటేశ్వర్లు, జయరాజు, చిమట ఎర్రయ్య, చేగొండి మురళీ తదితరులు పాల్గొన్నారు.



# నీరు ఎత్తిపోసేదెప్పుడో...

**...నిరుపయోగంగా కొత్తగూడెం ఎత్తిపోతల పథకం**
**...సుమారు 300 ఎకరాలలో పంటల పరిస్థితి ప్రశ్నార్థకం**
**...వినియోగంలోకి తేవాలని రైతుల వేడుకోలు**

మోతె,3నవంబర్,(ప్రభాతవార్త):

రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మండల పరిధిలోని కొత్త గూడెం గ్రామంలోని భూములను సస్యశ్యామలం చేసేందుకు 2007లో ప్రస్తుత నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషితో రూ.91.52 లక్షల వ్యయంతో నిర్మితమైన ఎత్తిపోతల పథకం నేడు నిరుపయోగంగా మారింది.దీంతో రైతులు వ్యవసాయ బావులు, బోర్లపైన ఆధారపడి సాగు చేస్తున్నారు.నాగార్జున సాగర్ ఎడమకాలువ పక్కన ఉన్న రంగుల వారధి సమీపంలో కొత్తగూడెం వ్యవసాయ భూములకు సాగు నీరందించేందుకు



చిన్నవాగు సాగర్ వృధా జలాలను వినియోగిస్తూ సుమారు 300 ఎకరాల వ్యవసాయ భూములకు సాగు నీరందిస్తోంది.ఈ ఏడాది సెప్టెంబర్1న కురిసిన భారీ వర్షాలకు సాగర్ కాల్వకు భారీ గండి పడి ఉధృతంగా వచ్చిన వరద నీటిలో హౌస్ రెండురోజులపాటు మునిగి అందులోని



మోటార్లు,స్టార్టర్లు,విద్యుత్ నియంత్రిక నీట మునిగాయి.దీనికితోడు నీరు ఎత్తిపోసే పంపింగ్ బావి నిండా,పంపు హౌస్ చుట్టూరా ఇసుక మేట వేసింది.ఈ నీటిని నమ్ముకొని సుమారు వందమంది రైతులకు చెందిన 300ల ఎకరాల్లో పంటల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందని కొత్తగూడెం అన్నదాతలు ఆంధోళన చెందుతున్నారు.గత 40 రోజుల క్రితం ఈ పంపు హౌస్‌ని పరిశీలించడానికి అధికారులు వచ్చి అంచనా వేసి వెళ్లారు తప్ప నేటివరకు ఎటువంటి పనులు ప్రారంభించలేదని రైతులు వాపోతున్నారు.జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చొరవ తీసుకొని పనులు వేగవంతం చేయాలని అన్నదాతలు కోరుతున్నారు.ఈ విషయమై నీటిపారుదల శాఖ ఏఈ లింగయ్యను వివరణ కోరగా..ఎత్తిపోతల పథకానికి రూ.20 లక్షల నిధులు మంజూరు అయి టెండర్ ప్రక్రియ పూర్తయిందని, మరో వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

# ఈ నెల 6నుండి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే

**..ప్రభుత్వ నిర్ణయం....54 అంశాలతో ఫార్మేట్**
**..సామాజిక,ఆర్థిక,విద్య, ఉపాధి,రాజకీయ కుల సర్వే నామకరణం**

చండూరు,3నవంబర్,(ప్రభాతవార్త):

ఈ నెల 6నుండి రాష్ట్రంలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఆస్తులనుంచి మొదలుకొని అప్పుల వరకు,తినే తిండి దగ్గరనుంచి వాడే వాహనాల దాకా , వ్యక్తులు అనుభవించే పదవులు,హోదా వరకు అన్నింటినీ సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.పౌరుల ఆరోగ్య సమస్యలు వారికున్న సాధారణ దీర్ఘకాలిక వ్యాధులను సైతం అందులో విధిగా పొందుపరచాలని సూచించింది.ఆ మేరకు మొత్తం 54 అంశాలతో సామాజిక,ఆర్థిక,విద్య, ఉపాధి,రాజకీయ కుల గణనను సర్కార్ చేపట్టబోతుంది.సంబంధిత ఫార్మేట్‌ను రాష్ట్ర ప్రణాళికా శాఖ ఇప్పటికే రూపొందించింది. మొత్తం 54 ప్రశ్నలతో కూడిన 7 పేజీలను నమూనాగా ప్రకటించింది.ఈ ఫార్మేట్‌లో ఆస్తులతో పాటు రిజర్వేషన్ల ద్వారా పొందిన ఉద్యోగాలు,పదవులు,ఇతర హోదాలను కూడా పొందుపరచాలని అధికారులకు దిశానిర్దేశం చేసింది.తద్వారా పౌరులు,వారి కుటుంబాల సమగ్ర సమాచారాన్ని సేకరించాలని ఆదేశించింది.గత బిఆర్ఎస్ సర్కార్ 2014లో సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించిన సంగతి విదితమే. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే ఒక్కరోజులో ఆ సర్వేను పూర్తి చేశారు.అయితే అందులోని విషయాలను మాత్రం పదేండ్లపాటు బయటపెట్టకపోవడం గమనార్హం.ఈ నేపథ్యంలో తాము మరోసారి సమగ్ర కుటుంబ సర్వేను ,తద్వారా కుల గణనను చేపడతామంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు.ఆయన సూచనల మేరకు ఈ సారి ఎలాంటి వివాదాలు లేకుండా,ఆరోపణలు రాకుండా గణన చేపట్టాలని ప్రభుత్వం భావించింది.తద్వారా సర్వేలో పారదర్శకతకు పెద్ద పీట వేయాలని నిర్ణయించింది.ఇందుకోసం సామాజిక శాస్త్రవేత్తలు యూనివర్సిటీల ప్రొఫెసర్లు,పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్ అనే సంస్థ ప్రతినిధులతో అధికారులు సమావేశాలు నిర్వహించారు.వారి సూచనలు సలహాలు తీసుకోవడం ద్వారా న్యాయపరమైన చిక్కులు రాకుండా ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంది.సర్వే సందర్భంగా రాష్ట్రంలో ఏ కులం జనాభా ఎంత, ఎవరెవరికి సంక్షేమ పథకాలు ఎంతమేరకు అందాయి,అందనివారి సంఖ్య, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ మేరకు నవంబర్ 6నుండి సర్వే చేపట్టాలని ప్రణాళిక శాఖను ఆదేశించింది.సంబంధిత ప్రణాళికలు కూడా ఖరారు అయ్యాయి.సర్వేకోసం మొత్తం 3వేలమంది సిబ్బందిని వినియోగించనున్నారు. వారికి శిక్షణను కూడా ఇవ్వనున్నారు.దీనికి సంబందించి షెడ్యూల్‌ను అధికారులు ఖరారు చేశారు.సర్వే నేపథ్యంలో అధికారులు ,సిబ్బంది 15 రోజులు పాటు క్షేత్ర స్థాయిలోనే ఉండాలంటూ ప్రభుత్వం ఆదేశించింది.ప్రజలకు సంబందించిన అన్ని వివరాలను వారు సేకరించనున్నారు.ఆ రకంగా రాష్ట్రంలో 1.10 కోట్ల కుటుంబాలపై సర్వే చేపట్టనున్నారు.ఈ క్రమంలో మొత్తం 54 ప్రశ్నలను ఫార్మేట్‌లో చేర్చగా ఇందులో సగం వ్యక్తులు,కుటుంబాలకు సంబంధించినవికాగా, మిగతావి వ్యక్తిగత వివరాలకు సంబంధించినవి ఉన్నాయి. సర్వేలో భాగంగా మొదటి దశలో అధికారులు కుటుంబ సభ్యుల సంఖ్యను సేకరిస్తారు.ఆ తరువాత కుటుంబ యజమాని , సభ్యులు,యజమానితో సంబంధం ,జెండర్,మతం,కులం/సామాజిక వర్గం ఉప కులం,కులానికి సంబంధించిన ఇతర పేర్లు, వయసు,మాతృభాష,ఆధార్‌నెంబర్‌లను సేకరించను న్నారు.రెండో దశలో ఓటర్ ఐడి కార్డు,వికలాంగులైతే సంబంధిత పూర్తి వివరాలు,వివాహం అయిందా,కాలేదా, పెండ్లినాటికి వయసు,ఆరేండ్ల వయసు పిల్లలు పాఠశాలలో చేర్చారా లేదా,ఒకవేళ చేర్పితే వారి చదువు వివరాలు , మధ్యలో బడి మానేస్తే అందుకు గల కారణాలు మొదలగు అంశాలను సేకరిస్తారు.మూడో దశలో కుటుంబ సభ్యులు చేసునతన్న వృత్తి ,ఉపాధి, ఉద్యోగం ,రోజువారి వేతనాలు,జీతభత్యాలు తదితర వివరాలను నమోదు చేసుకుంటారు. వీటితోపాటు కుటుంబ సభ్యులకు ఉన్న జబ్బులు,దీర్ఘకాలిక వ్యాధులు, వార్షికాదాయం,పన్ను చెల్లింపులు, బ్యాంకు ఖాతాలు,తదితర అంశాలను సేకరిస్తారు.నాలుగో దశలో రిజర్వేషన్‌లకు సంబంధించిన విషయాలు,5వ దశలో భూమి,ధరణి పాస్‌బుక్కులు,భూమిపై తీసుకున్న రుణాల వివరాలను నమోదు చేసుకుంటారు.6వ దశలో ఒక్కో కుటుంబానికి ఉన్న పశుసంపద,గొర్రెలు మేకలు,కోళ్లు ,బాతులు తదితర పెంపుడు జంతువులు,పక్షుల గురించి నమోదు చేసుకుంటారు. ఇక చివరిదైన 7వ దశలో కుటుంబ సభ్యుల స్థిర చరాస్తులు,ప్రభుత్వం నుండి పొందిన ప్రయోజనాలు,నివాస గృహాలు,మరుగుదొడ్లు ఇంటికి విద్యుత్ సదుపాయం లాంటి అంశాలపై వివరాలను సేకరిస్తారు.

**ప్రతివి 150 కుటుంబాలకు ఒక అధికారి:**

ప్రస్తుతం రాష్ట్ర జనాభా 3.80 కోట్లకు పైగా ఉంది.మొత్తం కుటుంబాల సంఖ్య 1.10 కోట్లు దాటిందనేది అధికారివర్గాల అంచనా.దీనికి తగ్గట్టుగానే సిబ్బంది నియామకానికి ప్రణాళికాశాఖ ప్రతిపాదనలు రూపొందించింది.ఆ ప్రకారంగా ప్రతి 150 కుటుంబాలకు ఒక సర్వే గణకుడిని నియమిస్తారు.ఈ లెక్కన సర్వే కోసం మొత్తం 75వేలమంది అవసరమవుతారు. పర్యవేక్షకులుగా మరో 15వేల మంది అవసరం.వీళ్లందరినీ నియమించేందుకు అన్ని శాఖలనుంచి సిబ్బంది వివరాలను సేకరిస్తున్నారు.అయితే ఉపాధ్యాయులను ఇలాంటి సర్వేలకు పంపించొద్దంటూ కోర్టులు గతంలో తీర్పులు వెలువరించాయి.ఈ నేపథ్యంలో టీచర్లు కాకుండా 15వేల మంది ఇతర ఉద్యోగులను ఈ సర్వే కోసం నియమించనున్నారు.జిల్లాల్లో కుటుంబాల సంఖ్య ఆధారంగా అన్ని శాఖలనుంచి కనీసం 2500 నుంచి 3వేలమంది ఉద్యోగులను ఈ సర్వేకోసం వినియోగించనున్నారు.వీళ్లందరూ 15 రోజుల పాటు ఇంటింటికీ తిరిగి సర్వే చేస్తారు.ఒకసారి సర్వే పూర్తయ్యాక వివరాలు పక్కాగా సేకరించారా ,లేదా అనే దానిపై తనిఖీ చేయాలని అధికారులు యోచిస్తున్నారు.మరోవైపు ఈ నివేదికను మొత్తం 60 రోజుల్లోగా అందించాలని ప్రభుత్వం ఆదేశించింది.

## సూర్యాపేట వార్త



# పిఆర్‌సి కమిటీని నియమించాలి

## ఉద్యోగుల జేఏసీ చైర్మన్ జగదీష్

ప్రభాతవార్త, సూర్యాపేట :



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులందరికీ రావాల్సిన ఐదు డిఏలలో ఒక్క డి.ఏని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం సంతోషకరమైనప్పటికీ ఇంకా రావల్సిన డిఏలను అదేవిధంగా పి.ఆర్.సి. కమిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన ఉద్యోగుల అన్ని సమస్యలను పరిష్కరించాలని జేఏసీ చైర్మన్ మరియు టియన్‌జి.ఓస్ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీష్ సూర్యాపేటకు టియన్‌జిఓస్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్ గృహాన్ని ఆదివారం సందర్శించిన సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, బి. సత్యనారాయణ, కొండల్ రెడ్డి, శ్రీకాంత్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఎస్‌కె జానిమియా, కార్యదర్శి దున్న శ్యామ, టిజిఓ నాయకులు డా. బట్టు గోపి, పాండ్ నాయక్, అకాశ్ వర్మ, శ్రీనాథ్, మడిపడగా సైదులు, హుస్సేన్, శ్రావణ్ కుమార్, సైదులు, జగన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్, సీడ్స్‌డీలర్స్ అసోసియేషన్ నూతన కమిటి ఎన్నిక

ప్రభాతవార్త, సూర్యాపేట :

సూర్యాపేట పట్టణ ఫర్టి లైజర్స్, ఫెస్టిసైడ్స్ మరియు సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యా హోటల్‌లో 2024 - 26 వరకు 2 సంవత్సరములకు గాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పోతు భాస్కర్, ఉప్పల ఆనంద్ అధ్యక్షులుగా మొరిశెట్టి యోగి ప్రధాన కార్యదర్శిగా శ్రీకాకొళ్ళపు రామకృష్ణ కోశాధికారిగా ఉప్ప రమేష్‌తో పాటు మిగతా సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ ఫర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్ మరియు సీడ్స్ డీలర్లు పబ్బా ప్రకాష్, మిరియాల రామమూర్తి, ఉప్పల ప్రవీణ్, ఉప్పల శ్రవణ్ కుమార్, ఉప్పల రవి, బద్దం వెంకటరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాదుగుల రుక్మాధర్, మంచికంటి రామమూర్తి, కర్నాటి నారాయణరావు,మిర్యాల నాగరాజు తదితర డీలర్లు పాల్గొన్నారు.

# చెవిటి వెంకన్న యాదవ్‌ను సన్మానించిన అలుగునూర్ నాయకులు

నూతనకల్,3నవంబర్,(ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమీషన్ సభ్యులుగా నియమితులైన డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్‌ను మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బంటు బద్రితోపాటు అలుగునూరు గ్రామశాఖ అధ్యక్షులు బంటు క్రాంతిలు వారి స్వగ్రామం గుమ్మడవెల్లిలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఇటికాల కుశలవ, బూత్ ఎన్రోలర్ కోల మల్లేష్, బంటు గణేష్,పాల్గొన్నారు.



# 5న ఇంద్రపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఈనెల 5వ తేదీన ఇంద్రపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ధర్నాకు సంబంధించిన గోడపత్రికలను ముఖ్య నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆటో, క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి 12 వేలు, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చి నేటికీ 11 నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీను అమలు చేయడం లేదని, మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ప్రయాణికులు ఎవ్వరు ఆటోలు ఎక్కకపోవడంతో ఆటో కార్మికుల కుటుంబాలు గడవడం చాలా కష్టంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆలోచన చేసి ప్రతినెల ఆటో డ్రైవర్ల కుటుంబాలకు నెలకు 10వేలు ఇచ్చి ఆదుకోవాలని, రవాణా రంగా కార్మిక కోసం సంక్షేమ ఏర్పాటు చేయాలని, 2019 మోటార్ వాహన చట్టాన్ని రద్దు చేయాలని, యాక్సిడెంట్ బీమా 10 లక్షలు చెల్లించాలని, ఆటోలకు రాష్ట్ర ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చెల్లించాలని, 50 సంవత్సరాల పైబడిన డ్రైవర్లకు పెన్షన్



సౌకర్యం కల్పించాలని ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కావున ఈనెల 5వ తేదీన ఇందిరాపార్క్ వద్ద ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాకు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేష్(రాజా) ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, నాయకులు భూపాల్ రెడ్డి, సింగిరెడ్డి సుధా మోహన్ రెడ్డి, ల్కోష్, శేఖర, శ్రీహరి, వంశీ, జావీద్, మఖ్బుల్, సాయి, వినయ్, ప్రవీణ్, నరేందర్ రెడ్డి, ఆంజనేయులు, స్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి వార్త

## రక్తం, రక్తదానం విలువ స్వయంగా తెలుసుకున్నాను

### -సాయం, సేవలతో జీవితానికి సార్థకత

### -102 సార్లు రక్తదానం చేసిన మేక వెంకటేశ్వర్‌రెడ్డి

రాజాపేట, నవంబర్ 3 ప్రభాతవార్త :



ప్రమాదం జరిగిన సమయంలో రక్తం అవసరమైన సమయంలో రక్తం, రక్తదానం విలువ తెలుసుకున్నాను. . ఇప్పటికే 102 సార్లు రక్తదానం చేశాను. 400 సార్లు రక్తదానం చేస్తాను. సేవ, సాయంతోనే జీవితానికి సార్థకత ఉంటుందని రాజాపేట మండలం నమిలె గ్రామానికి చెందిన రైతు మేక వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. . ఇందులో తన స్వార్థం కూడా ఉందని, ఇప్పటి వరకు సంపత్ అనే వ్యక్తి 294 నాలుగు సార్లు రక్తం ఇచ్చి ప్రపంచ రికార్డు గిన్నిస్ బుక్‌లో సొంతం చేసుకున్నాడని వివరిస్తూ ఇప్పుడు తన వయస్సు 45 సంవత్సరాలు కాగా, సుప్రీం కోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం 65 సంవత్సరాల వయస్సు వచ్చేంత వరకు రక్తదానం చేయవచ్చని గుర్తు చేశారు. ఈ విషయాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ పిచ్చిరెడ్డి ద్వారా కూడా తెలుసుకున్నట్లు చెప్పారు. భగవంతుడు ఆయుష్షు ప్రమాణం కల్పిస్తే 65సంవత్సరాల లోపు మొత్తంగా 400 సార్లు రక్తదానం చేయాలని తన ఆకాంక్షగా మేక వెంకటేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు

## యాదాద్రిలో కార్తీకమాస ప్రత్యేక పూజలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో కార్తీకమాసం పరిష్కరించుకొని ప్రతి సంవత్సరం భక్తులు స్వామివారి ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించడం, కార్తీక దీపాలు వెలిగించి తమ మొక్కులను నెరవేర్చుకోవడం ఆనవాయితీ. అతే తరహాలో ఈ సంవత్సరం కార్తీకమాసం మొదలు కావడంతో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి విచ్చేస్తున్నారు. ఈ క్రమంలో భక్తుల సౌకర్యం కొండపైన ఆలయ రాజగోపురం ముందు శివాలయం ముందు కొండ కింద సత్యనారాయణ స్వామి వ్రత మండపం ముందు భక్తులు కార్తీక దీపాలను వెలిగించుటకు వీలుగా ప్రత్యేక ఏర్పాటు చేయడంతో భక్తులు అధిక



సంఖ్యలో కార్తీకదీపాలు వెలిగిస్తూ తమ మొక్కులను నెరవేర్చుకుంటున్నారు. అలాగే కొండ కింద సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో కార్తీక మాసం పురస్కరించుకొని ప్రతిరోజు సుమారు 500 నుంచి 800 వరకు సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తూ భక్తులు తమ మొక్కులను నెరవేర్చుకుంటున్నారు. కార్తీక మాసం పురస్కరించుకొని స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో భాస్కరరావు ఎప్పటికప్పుడు స్వయంగా తిరిగి ఏర్పాట్లను పరిశీలిస్తూ భక్తుల సౌకర్యార్థం కావలసిన ఏర్పాట్లను చేస్తూ భక్తులు సులువుగా స్వామి వారి దర్శనం చేసుకునే విధంగా అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. గత రెండు రోజులుగా సెలవు దినాలు కావడంతో భక్తులు రాష్ట్ర నలుమూలల నుంచి అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. తమ మొక్కులను నెరవేర్చుకుంటున్నారు. ఆలయ ప్రాంగణాలు, స్వామివారి ప్రసాద విక్రయశాల, స్వామివారి కళ్యాణ కట్ట, స్వామివారి విష్ణు పుష్కరిణి, సత్యనారాయణ స్వామి వ్రత మండపాలు భక్తులు కిక్కిరిసిపోయాయి..

## రాజాపేటలో మహిళా బృందం సామూహిక పారాయణం

రాజాపేట, నవంబర్ 3 ప్రభాతవార్త :



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి శ్రీమన్నారాయణ భజన బృందం సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం చేపట్టారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విష్ణు సహస్రనామార్చనలు, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు, శ్రీ లలిత సహస్ర నామార్చనలు, పలు అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీర్ల భ్యాగలక్ష్మి, అనిత, కృష్ణ నీల, బోగలత, ఉప్పల అన్నపూర్ణ తదితరులు ఉన్నారు.. గ్రామ ప్రజల క్షేమం కోసం ప్రతి శనివారం పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విష్ణు సహస్రనామ మహిళా బృందం సభ్యులు తెలిపారు.

## సదరు సమ్మేళల ఉత్సవాన్ని విజయవంతం చేయాలి

భువనగిరి రూరల్ ప్రభాతవార్త:

భువనగిరి పట్టణంలోని వినాయక చౌరస్తాలో ఆదివారం సభా స్థలాన్ని పరిశీలన చేసిన సందర్భంగా శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేశం యాదవ్ మాట్లాడుతూ.. ఈనెల 9న నిర్వహించే సదర్ పండుగను జిల్లా వ్యాప్తంగా యాదవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 9న స్థానిక సాయిబాబా గుడి నుండి వినాయక చౌరస్తా వరకు భారీ ప్రదర్శనతో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య రాజకీయ నాయకులతో పాటు రాష్ట్ర నాయకులు బెల్లి చంద్రశేఖర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరబోయిన వెంకటేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కౌన్సిలర్ ఒడిచర్ల కృష్ణ యాదవ్, ఊదరి సతీస్ యాదవ్, గుండెబోయిన సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు మేకల బాల నరసింహ యాదవ్, జిల్లా కోఆర్డినేటర్ అవిశెట్టి రమేష్ యాదవ్, టౌన్ అధ్యక్షులు మర్రి పాండు యాదవ్, పట్టణ కార్యదర్శి అవిశెట్టి పాండు యాదవ్ పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పుల్లెంల భాస్కర్ దశదినకర్మకు వెంకటాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి రూ.5వేలను స్థానిక నాయకుల సహాయంతో మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి గ్రామశాఖ అధ్యక్షులు బోయిని సత్తయ్య, మాజీ కోఆప్షన్ మహమ్మద్ యాకుబ్, సీనియర్ నాయకులు గుండెబోయిన రమేష్, పుట్ట కృష్ణ, మహమ్మద్ అష్ఫాక్, కూరెళ్ల బాలాచారి, రాజు చారి, నాగపూరి రాంబాబు, జీవిలికపల్లి నాగరాజు, పుల్లెంల రాము, పుల్లెంల లక్ష్మీకాంత్, నాగపూరి రవీందర్, ఎర్ర నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## కావేరి సీడ్ వారి హైబ్రిడ్ వరి ప్రదర్శన క్షేత్రం

రాజాపేట, నవంబర్ 3 ప్రభాతవార్త :



రాజాపేట మండలం సోమారం గ్రామం రెవెన్యూ పరిధిలో ఆదివారం రైతు శీలం గోపాల్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో కావేరి హైబ్రిడ్ వరి రకం కేపీహెచ్ 468 మీద ప్రదర్శన క్షేత్రాన్ని కంపెనీ యాజమాన్యం నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితులలో వ్యవసాయ రంగంలో రైతులు అధిక దిగుబడులు సాధించడానికి నూతన విధానాన్ని, వ్యవసాయ పద్ధతులను వివరించారు. ఇతర రకం వరి విత్తనాల కంటే కావేరి సీడ్ వారి నూతన వంగడాలు అధిక దిగుబడులు సాధిస్తున్నాయని కంపెనీ యాదాద్రి భువనగిరి జిల్లా సేల్స్ ఆఫీసర్ పరశురాములు తెలిపారు. ఈ ప్రదర్శన క్షేత్రంలో శీలం గోపాల్‌రెడ్డి, శీలం మాధవరెడ్డి, రాజయ్య, సుదర్శన్, కమలాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్పెంటర్స్ యువతకు కంప్యూటర్లు, ఎలక్ట్రికల్ పరికరాలు అందించాలి

## - బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు

*నేరేడుచర్ల నవంబర్ 3 ప్రభాతవార్త*



నైపుణ్యం గల కారె ్వంటర్ ్స యువతకు ప్రభుత్వం కంప్యూటర్లు, ఎలక్ట్రికల్ పరికరాలు అందించి ఆదుకోవాలని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు కోరారు. ఆదివారం నేరేడుచర్లలోని విశ్వ బ్రాహ్మణ సంఘం కార్యాలయంలో జరిగిన శ్రీవీరబ్రహ్మేంద్రసా ్వమి కార్పెంటర్స్ యూనియన్ (ఏఐటియుసి) నూతన కమిటి ప్రమాణ సీ ్వకార కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ చేతివృత్తులనే నమ్ముకొని జీవిస్తున్న కార్పెంటర్లకు ప్రభుత్వం జీవిత భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. తరతరాలుగా కుల వృత్తినే నమ్ముకుంటూ జీవించడానికి మరే ఇతర ఆస్తిపాస్థులు లేకపోవడం వల్లకార్పెంటర్ వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న వారిని గుర్తించి త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్లలో ప్రధమ ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్పెంటర్‌కు నెలకు రూ.5 వేలు పెన్షన్‌తోపాటు ఉచిత వైద్య సౌకర్యం అందించేందుకు ఉచిత హెల్త్ డిజిటల్ కార్డు ఇవా ్వలన్నారు. హైదరాబాద్‌లో కార్పెంటర్ల కోసం ప్రత్యేక భవనం నిరి ్మంచి ఇవ్వాలని, కార్పెంటర్స్ కార్యాలయంకు ప్రభుత్వ స్థలం ఇచ్చి నిర్మాణానికి రూ.5 లక్షలు ఆర్థిక సహాయం చేయాలనా ్నరు. ఈ సమావేశానికి లంకెలపల్లి శంకరాచారి అధ్యక్షత వహించగా మట్టపల్లి విశ్వ బ్రాహ్మణ నిత్య అన్నదాన సత్ర అధ్యక్షులు బొడ్డుపల్లి సుందరయ్య, నేరేడుచర్ల మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, తునికపాటి మల్లాచారి, లింగాచారి, సీతారాములు, జగన్నాధాచారి, వెంకటేశ్వర్లు, సురేంద్రచారి, శ్రీనివాసాచారి, వెంకటచారి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు, కార్మికులకు, రైతులకు న్యాయం చేయాలి

## - సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

*మేళ్లచెరువు నవంబర్ 3 ప్రభాతవార్త*



స్థానిక శ్రీకస్తూరి వెంకటేశ్వర కళా ్యణ మండపంలో ఆదివారం జరిగిన ఉమ్మడి మేళ్లచెరువు మండల సిపిఎం మహాసభలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేద కుటుంబాలకు, కార్మిక కుటుంబాలకు, రైతుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం, ప్రధాన మంత్రి మోడీ రైతు వ్యతిరేక విధానాలు, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పాలనలో అనేక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించిందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 10 నెలలు అయినప్పటికీ ఎన్నికల వాగ్దానాలను అమలు చేయలేదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనను విమర్శించారు. ప్రభుత్వ ప్రజా స ంక్షేమ పథకాలన్నీ నిరుపేద కుటుంబాలకు సక్రమంగా అందాలన్నారు. రాష్ట్రంలోని అనేక ప్రజా సమస ్యలపై, కార్మిక సమస్యలపై, రైతు సమస ్యలపై సుదీర్ఘంగా చర్చించారు. మేళ్లచెరువు మండల సి పిఎం కార ్యదర్శిగా వట్టెపు సైదులు, చింతలపాలెం మండల కార్యదర్శిగా కందుల సుందర మౌళీశ్వరరెడ్డిని ఏకగ్రీవంగా ఎను ్నకున్నారు. ఈ మహాసభలో ముఖ్య నా యకులు నాగారపు పాండు, పల్లె వెంకటరెడ్డి, అనంత ప్రకాష్, దుగ్గి బ్రహ్మం, హుస్సేన్, బాలు, శ్రీను, గుండు సైదులుతోపాటు అన్ని గ్రామాల నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలపై 15 దరఖాస్తులు

## - విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

## - డీఈ వెంకట కృష్ణయ్య

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 3 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ డివిజన్‌లోని విద్యుత్ వినియోగదారులు ఏమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానని విద్యుత్ డీఈ వెంకట కృష్ణయ ్యఅన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ విద్యుత్ డీఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విద్యుత్ వినియోగదారుల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గవ్యాప్తంగా 15 మ ంది విద్యుత్ సమస్యలపై పరిష్కారం కోరుతూ దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఇందులో భాగంగా ఇంటి ముందు గల ఎల్‌టి లైన్ మార్చ డం, కొత్త ఎల్‌టి లైన్ ఏర్పాటు, ఇంటి వద్ద ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు సరిచేయడం, ఎర్త్ పైపులు మార్చడం వంటి సమస్యలపై వినియోగదారులు దరఖాస్తులు ఇచ్చారని పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. ఏడీఈలు సక్రునాయక్, వెంకన్న, ఏఈ రాంప్రసాద్, ఈఆర్‌ఓలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాడీ బిల్డర్‌ను అభినందించిన సిఐ చరమందరాజు

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 3 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన రాజీవ్ సంజయ్ ఆ ంధ్ర పదేశ్ రాష్ట్రంలోని విజయ నగరంలో నిర్వహించిన మిస్టర్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన బాడీ బిలి ్డంగ్‌లో గోల్డ్ మెడల్ సాధించగా ఆదివారం హుజూర్‌నగర్ సిఐ కార్యాలయంలో సిఐ చరమందరాజు రాజీవ్ సంజ య్‌ను అభినందించి శాలువాతో సత్క రించి అభినందనలు తెలిపారు. తమిళనాడు రాష్ట్రంలో మధురై జిల్లా మదిప్పనూరు ప్రాంతానికి చెందిన రాజ్‌కుమార్, రాజు జయ దంపతులు 15 సంవత్సరా ల క్రితం హుజూర్‌నగర్ పట్టణానికి వచ్చి సీతారాంనగర్ కాలనీలో స్థిరపడి స్వీట్లు తయారు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని వారి కుమారుడే డిగ్రీ చదివి ప్రతి రోజు జిమ్ చేస్తూ బాడీ బిలి ్డంగ్‌లో మంచి పథకాలు సాధించాడని సిఐ చరమందరాజు తెలిపారు. యువకులు ప్రతి ఒక ్కరు ఒక లక్ష్యంతో ముందుకు సాగిరాణించా లని ఈ సందర ్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంజయ్ గురువు షేక్ మస్తాన్, ట్రైనర్ నెమ్మాది రవి, కాకి శ్రీధర్, ఉదారి శ్రీను, అజయ్, అంజి, జగన్, రాంబాబు, సునీల్, రాజు, యాకోబ్, విజయ్, రఘు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బూరుగడ్డ దేవాలయంలో రూ.4లక్షల 50 వేలతో రేకుల షెడ్ ఏర్పాటు

## - దాతలను అభినందించిన పాలకవర్గం, ఈవో, భక్తులు

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 3 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండల ంలోని బూరుగడ్డ గ్రామంలో గల శ్రీఆదివరాహ లక్ష్మీనర్సి ంహ వేణుగోపాలస్వామి దేవాలయంలోగల క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామి ఆలయం ఎదుట రూ.4 లక్షల 50 వేలతో రేకుల షెడ్‌ను పలువురు దాతల సహకారంతో నిర్మించినట్లు ఆలయ చైర్మన్ ఎరగాని గురవయ్య, ఈవో ఎంపి.లక్ష్మణ్‌రావులు తెలిపారు. దేవాలయంలో అనేక పూజా కార్య క్రమాలకు వస్తు, ధన రూపేణ సహకరిస్తున్న దాతలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపి షెడ్ నిర్మాణానికి సహకరించిన దాతలు పలువురిని ఈ సందర్భంగా సత ్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు తిపిరిశెట్టి హరీష్, కోలా కృష్ణప్రసాద్, గంధం అంజయ్య, వేముల నర్సి ంహారావు, పెనుబల్లి హనుమంతరావు, మెరిగ కవిత, అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.






# ఈనెల 5న కలెక్టరేట్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయండి

*నేరేడుచర్ల నవంబర్ 3 ప్రభాతవార్త*

రవాణా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 5న కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ నీల రా మ్మూర్తి కోరారు. ఆదివారం లారీ ట్రాన్స్ పోర్ట్ కార్యాలయంలో సమ్మె కరపత్రాన్ని విడుదల చేసిన సందర్భంగా మాట్లాడుతూ రవాణా రంగంలో పని చేసే కార్మికులకు చనిపోతే ప్రభుత్వం పరంగా ఎలాంటి సహాయం అందడం లేదని, కార్మికులకు ఎలాంటి భద్రత లేదని ప్రమాదంలో చనిపోయిన కార్మికుల కుటుంబాలు వీధినపడుతున్నాయని అందుకనే రవాణా కార్మికులందరికీ ప్రభుత్వ ప్రమాద బీమా రూ.10లక్షలు ఏర్పాటు చేయాలని, ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ.12 వేలు ఇవ్వాలన్నారు. ఈనెల 5న సూర్యాపేటలో జరిగే రవాణా కార్మికుల ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లారీ యూనియన్ అధ్యక్షుడు షేక్ కరీముల్లా, ముత్యాల భాస్కర్, లారీ యజమానులు, కార్మికులు పాల్గొన్నారు.

# రంజీ క్రికెట్ క్రీడాకారుడు నెమలికి ఘన సన్మానం

*నేరేడుచర్ల నవంబర్ 3 ప్రభాతవార్త*



హైద్రాబాద్ రంజీ టీమ్‌కి సైడ్ ఆర్మ్ త్రోయర్, డెహ్రాడూన్, రాజస్థాన్ రాష్ట్రాలలో కోచర్‌గా ఎంపికైన పాలకీడు మండలం కోమటికుంటకు చెందిన నెమలి శ్రీనుని ఆదివారం నేరేడుచర్లలో క్రాంతినికేతన్ సంస్థ అధ్యక్షులు సుంకర క్రాంతికుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ చిన్నతనం నుంచి క్రికెట్ ఆటపై మక్కువతో అంచెలంచెలుగా ఎదిగే సమయంలో క్రాంతినికేతన్ సంస్థ, ఇతరుల సహాకారంతో ఈ స్థాయికి వచ్చినందుకు అభినందించారు. మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పాలకీడు మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్, కందిబండ హరిప్రసాద్, డప్పు కళాకారుడు అమరబోయిన సతీష్, కొప్పు రామకృష్ణ, శ్రీను, సతీష్‌లు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో రైతులకు అపార నష్టం

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 3 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండలంలోని పలు గ్రామాల్లో శనివారం రాత్రి కురిసిన భారీ వర ్షం వల్ల కోతకోసిన వరి పంట నేలకొరిగి రైతులు నష్టపోయారు. అకస్మాత్తుగా వచ్చి న వర్షం వల్ల సుమారు 2 వేల ఎకరాల్లో కోతకు వచ్చిన వరిపంట మొత్తం నేలకొరగడంతో రైతులు లబోదిబో మంటున్నారు. మరో 10 రోజుల్లో కోతలతో పంట చేతి కొస్తుందని ఎంతో ఆశతో ఉన్న రైతులకు అకాల వర్షం కన్నీరు మిగిల్చిందని స్థానిక రైతులు వాపోతున్నారు. పంట నష్టపోయిన గ్రామాలతోపాటు ముఖ్యంగా మండలంలోని అమరవరం ప్రాంతాన్ని వ్యవసాయాధికారులు పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నా రు.



# కామ్రేడ్ పొట్ల రామనర్సయ్య ఆశయాలను కొనసాగిస్తాం

## ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

*తిరుమలగిరి 03 ప్రభాతవార్త*




కామ్రేడ్ పొట్ల రామనర్సయ్య స్ఫూర్తితో భారతదేశంలో విప్లవం విజయవంతం కోసం పోరాడాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పిలుపునిచ్చారు. సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలో సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి అమరుడు కామ్రేడ్ పొట్ల రామనర్సయ్య స్తూప నిర్మాణ కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్ అధ్యక్షతన జరిగిన 48వ వర్ధంతి సభలో గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ నాటి ఇందిరాగాంధీ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించి చీకటి పాలన కొనసాగిస్తున్న రోజులలో నరహంతక వెంగళరావు హయాంలో కామ్రేడ్ పొట్ల రామనర్సయ్యను హైదరాబాద్‌లోని మార్కెట్ దగ్గర అరెస్టు చేసి నాటి వరంగల్ జిల్లా నర్సంపేట తాలుకా పాకాల చెరువు దగ్గర చిలకలగుట్ట అడవుల్లో కాల్చి చంపారని అన్నారు. ఆయన మరణించిన ఆయన ఆశయాలు శాశ్వతంగా ప్రజల గుండెల్లో నిలిచాయని అన్నారు. 48 సంవత్సరాలైనా నేటికి ఆయన ఆశయాలు ఫలించలేదని ఆయన ఆశయాలు సాధించడానికి పార్టీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. కమ్యూనిస్టు పార్టీలు బలమైన విప్లవోద్యమాన్ని నిర్మించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగే పొట్ల రామనర్సయ్య స్తూప నిర్మాణానికి ప్రజలు ప్రజాస్వామిక వాదులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోకినేపల్లి వెంకటేశ్వరరావు, గడ్డం సదానందం, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య, సిపిఐ జిల్లా నాయకులు ఎల్లంల యాదగిరి, ఎంసిపిఐ(యు) నియోజకవర్గ అధ్యక్షులు రమేష్, పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పేర్ల నాగయ్య, సిఐటియు నాయకులు కొమ్ము సోమయ్య, పార్టీ డివిజన్ నాయకులు కందుకూరి కొండయ్య, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక, సహాయ కార్యదర్శి సంతోషి మాత, పిడమర్తి లింగయ్య, సయ్యద్, చిత్తలూరి లింగయ్య, మామిడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రజెండా రాజ్యం రావడం ఖాయం

### భవిష్యత్తు కమ్యూనిస్టులదే
### పెట్టుబడిదారీ విధానం పతనం కాక తప్పదు
### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

*తిరుమలగిరి 03 ప్రభాతవార్త*




దేశ భవిష్యత్తు కమ్యూనిస్టులపై ఆధారపడి ఉందని రానున్న రోజుల్లో ఎర్ర జెండాకు పూర్వ వైభవం రావడం ఖాయమని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల 8వ మహాసభలకు సిపిఎం మండల కమిటీ సభ్యులు కడారి లింగయ్య, మిట్టపల్లి లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై నాగార్జునరెడ్డి మాట్లాడుతూ పెట్టుబడిదారి విధానం పతనం ఖాయమన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బిజెపి దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండడం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయని అన్నారు. అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 రూపాయలు ఇస్తామని, అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, విద్య, ఉద్యోగ, నియమాకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న హామీలు సక్రమంగా అమలు చేయలేదని ఆరోపించారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పట్టణాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభ ప్రారంభ సూచికంగా సిపిఎం పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకురాలు మండల్‌రెడ్డి సోమిరెడ్డి ఆవిష్కరించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, మల్లు స్వరాజ్యం, బుద్ధదేవ్ భట్టాచార్య, పెన్నా అనంతరామ శర్మ, పిండి బొందయ్యలకు ఈ మహాసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపెల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్‌రెడ్డి, మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దేవరకొండ యాదగిరి, అర్వపల్లి మండల కార్యదర్శి వజ్జ శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు కడారి లింగయ్య, కడెం లింగయ్య, మిట్టపల్లి లక్ష్మి, మల్లేష్, వనం సోమయ్య, చిత్తలూరి సోమయ్య, బందెల అబ్రహం, పోతురాజు వెంకటయ్య, కటారి నరసింహ, చారి, భిక్షం, నాగార్జున, సోమయ్య, కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన గ్రామపంచాయతీ కార్మికుని కుటుంబానికి చేయూత

*వలిగొండ ప్రభాతవార్త:*

వలిగొండ గ్రామపంచాయతీలో కార్మికునిగా పని చేస్తున్న పల్లెర్ల యాదయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా స్థానిక భాస్కర్ మెడికల్ షాపు యజమాని కొండురు భాస్కర్ ఆదివారం అతని కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పల్లెర్ల రాజు, లక్ష్మయ్య, సుధాకర్, మత్సగిరి, సహదేవ్, పెంటయ్య, కాసుల వెంకన్న, కొండూరు సాయి, నాగరాజు, స్వామి, లింగస్వామి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## యాదగిరీశుని సేవలో ప్రముఖులు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని ఆదివారం రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి ఎల్.నర్సింహారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లను గావించారు. అనంతరం శాలువాతో సన్మానించి శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. అర్చకులు వేదాశీర్వచనం అందజేశారు.






## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

*మాడుగులపల్లి 03 ప్రభాతవార్త*



మాడుగులపల్లి మండలం గుర్రప్పగూడెం గ్రామపంచాయతీ కొయ్యలపాడుకు చెందిన పందిరి నాగయ్యకు మంజూరైన చెక్కును అందజేసిన గుర్రప్పగూడెం మాజీ సర్పంచ్ కర్ర ఇంద్రారెడ్డి. సిఎంఆర్ఎఫ్ పేదలకు ఒక వరం లాంటిదని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు నాయకత్వంలో సంక్షేమ పథకాలు అందుకున్నాం. రాబోయే రోజుల్లో ఎన్నో సంక్షేమ పథకాలను అభివృద్ధిని తీర్చిదిద్దుకుందామని తెలియజేస్తూ ఏలాంటి పైరవీ లేకుండా ఇంటింటికి అందుతుందన్నారు. వారి వెంట బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు దాసరి నాగరాజు, పందిరి వెంకన్న, ఆవిరెళ్ల జానయ్య, పందిరి పుల్లయ్య, పందిరి వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన ప్రభుత్వ విఫ్

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



ఈనెల 8వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దర్శనం పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ స్థలాన్ని సంబంధిత అధికారులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*త్రిపురారం,3నవంబర్,ప్రభాతవార్త:*

విద్యుత్ ఉప కేంద్రంలో 11కెవి విద్యుత్ లైన్ మార్పిడి పనులు జరుగుతున్నందున ఉప కేంద్రం పరిధిలోని గ్రామాలకు సోమవారం ఉదయం 9 గంటలనుండి 11 గంటల వరకు తాత్కాలికంగా విద్యుత్ సరఫరా నిలిపిఎ విదు



్యత్ ఏఈ ఆడావత్ బాలు తెలిపారు.ఆదివారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆ విద్యుత్ ఉప కేంద్రం పరిధిలోని బెజ్జికల్ ఫీడర్‌కు సరఫరా నిలిపివేస్తున్నందున ఆ ఫీడర్ పరిధిలోని గ్రామాలకు చెందిన గృహ,వాణిజ్య వ్యాపార పరిశ్రమ తదితర వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి , అధికారులకు సహకరించాలని అన్నారు.

# పాలనలో పనిమంతుడు ... కలెక్టర్ హనుమంతుడు

**-దుమ్మాల ఉద్యోగులకు ఆయన ఒక డిక్టేటర్**

**-పనిచేసే వారికి కితాబులు**

**-పని దొంగలకు తాకీదులు**

**-పరిపాలనపై పాలన అధికారి మార్పు**

**-ఆకస్మిక తనిఖీలతో .. విధులకు ఎగనామం పెట్టే ఉద్యోగులకు హడల్**

**-గాడిలోకి పడుతున్న మెరుగైన పరిపాలన**

**భువనగిరి, ప్రభాతవార్త :**

ఆయన ... కలెక్టర్ ... కానీ విధులకు దుమ్మా ఉద్యోగులు, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారి దృష్టిలో అతనొక డిక్టేటర్. ప్రజలకు ఆయన సేవకుడు పనిచేయకుండా రోజుల తరబడి విధులకు ఎగనామం పెట్టే ఉద్యోగులకు ఆయనో పనిరాక్షసుడు. బాధ్యత లేకుండా మొక్కుబడిగా కొలువులు చేస్తున్న వారి తోకలు కత్తిరిస్తూ పరిపాలన వ్యవస్థను దాడిలో పెడుతున్న హనుమంతుడు. ఆయనే యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్. యాదాద్రి జిల్లాలో నూతనంగా జిల్లా పాలన అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎం.హనుమంతరావు పాలనపై తనదైన మార్పు చూపించే పనిలో దృష్టి పెట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన కలెక్టర్‌లకు భిన్నంగా ఆయన పాలన తీరు అధికారులను హడలెత్తిస్తుంది. రాష్ట్ర పౌరసంబంధాల శాఖ కమీషనర్‌గా పనిచేసిన హనుమంతరావు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతల నిర్వహణలో భువనగిరిపై తన ముద్రపడేలా పాలన వ్యవహారాల్లో దక్షణతను ప్రదర్శిస్తున్నారు. అకస్మిక తనిఖీలు, కార్యాలయాలలో సందర్శనలు చేస్తూ మొక్కుబడిగా విధులకు హాజరయ్యే ఉద్యోగులకు చుక్కలు చూపిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే సంక్షేమ ఫలాల్లో నిర్లక్ష్యం దోరణి అవలంభిస్తున్న క్షేత్రస్థాయిలో ఏ స్థాయిలో ఉన్నా ఉపేక్షించకుండా కొరడా జలిపిస్తుండడంతో హైద్రాబాద్ నుంచి మొక్కుబడిగా విధులకు వచ్చే కొన్ని శాఖల అధికారులు టికానాలను జిల్లా కేంద్రాలకు మార్చే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు. గత కలెక్టర్‌లకు భిన్నంగా కొత్తకలెక్టర్ దుమ్మాల అధికారులకు శోకాజ్ నోటీసులు ఇవ్వడంతో పాటు అవసరం అనుకుంటే సస్పెండ్ చేస్తాంటూ హెచ్చరికలు జారీ చేస్తుండడంతో కొంతమంది అధికారులకు మింగుడు పడడం లేదు. పాలనలో పారదర్శకత లక్ష్యంగా జెట్ స్పీడ్‌తో నూతన కలెక్టర్ దూసుకెళ్తుండడంతో కలెక్టర్ అంటే ఇలా ఉండాలనే సామాన్యుల నోట కితాబు దక్కేలా పాలనను పరుగులు పెట్టిస్తున్నారు. విధుల్లో చేరిందే తడువుగా పాలన అధికారి జిల్లాకే మారుమూల ప్రాంతమైన అడ్డగూడూరు, గుండాల, మోత్కూరు, ఆత్మకూరు, ఆలేరు, పోచంపల్లి, చౌటుప్పల్ మండలాల్లో అకస్మిక తనిఖీలు చేస్తూ విధుల పట్ల అలసత్వం ప్రదర్శించే 25 మంది ఉద్యోగులకు శోకాజ్ నోటీసులు జారీ చేయడంతో భవిష్యత్తులో శాఖ పరమైన చర్యలు తప్పవని భావిస్తున్న కొంతమంది అధికారులు తమకు ఉన్న రాజకీయ పరిచయాలను ఉపయోగించుకుంటూ ఇతర జిల్లాలకు డిప్యూటేషన్‌లపై వెళ్ళేందుకు కొన్ని శాఖల్లో పనిచేసే కీలక అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇటీవల ఆలేరు మండల కేంద్రంలో విధులు నిర్వహించే స్పెషల్ ఆఫీసర్ విధులకు ఎగనామం పెట్టడంతో పాలన అధికారి కన్నెర్ర చేయడంతో పాటు తక్షణమే శోకాజ్ నోటీసు జారీ చేయించి అక్కడి క్షేత్రస్థాయిలోని సిబ్బందికి చుక్కలు చూయించారు. దుమ్మాలు కొట్టే ఉద్యోగులకు ఆయన ఒక డిక్టేటర్‌గా మారుతున్నప్పటికి క్షేత్రస్థాయిలోని పేద ప్రజానీకానికి మెరుగైన సేవలు అందిస్తూ ఆదరాభిమానాలు చూరగొంటున్న వైద్యఆరోగ్యశాఖ సిబ్బందికి సత్కారం చేస్తూ కితాబు ఇవ్వడంతో పనిచేసే ఉద్యోగుల్లో కొండంత మనోధైర్యం నింపినట్లు అయింది. ఇదిలా ఉండగా ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల అలసత్వం ప్రదర్శిస్తూ దాటవేసే ధోరణితో నిర్లక్ష్యపు సమాధానాలు చెపుతూ ప్రజల నుంచి చీత్కారాలను అందుకుంటున్న అధికారుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. విధుల్లో చేరిన కలెక్టర్ ఎప్పుడు ఏ ప్రాంతానికి అకస్మిక తనిఖీలకు వెళ్తారో తెలియకుండా గోప్యత ప్రదర్శించడమే కాకుండా చివరకు

డ్రైవర్‌ల, పీఏల నుంచి ఎటువంటి సమాచారం బయటకు వెళ్ళవద్దు అంటూ స్పష్టమైన ఆదేశాలను జారీ చేయడంతో ఎక్కడ కలెక్టర్ తనిఖీల్లో దొరికిపోతామోనంటూ కొంతమంది ఉద్యోగులు పనిచేసే చోటనే నివాసం ఉండాలనే ఆలోచనకు వస్తూ ఇండ్లను వెతుక్కునే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తుంది. ఒకవైపు పరిపాలన వ్యవస్థను గాడిలో పెట్టడంతో పాటు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను తీవ్రస్థాయిలోని అర్హులైన లబ్ధిదారుల దరికి చేరేలా చొరవ చూపుతున్నారు. ఆరుగాలం చెమటోడ్చి పండించే ధాన్యాన్ని మధ్య దళారీలకు అమ్మి నష్టపోకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ప్రదర్శిస్తే సస్పెండ్ చేయడంతో పాటు శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరికలను జారీ చేస్తున్నారు. జిల్లా పరిధిలో ఏ శాఖ ఎన్ని పథకాలు అమలు చేస్తుందో క్షేత్రస్థాయిలోని మారుమూల ప్రజలకు తెలిసేలా విస్తృతస్థాయిలో అవగాహన కలిగించాలని సంబంధిత శాఖలకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చూపితే తాకీదులు తప్పవంటూ హెచ్చరికలు జారీ చేస్తుండడంతో ఏ లబ్ధిదారుడి నుంచి ఏ సమస్యపై ఆర్జీ స్వీకరించారో, సదరు లబ్ధిదారుడి సమస్య ప్రస్తుతం ఏ దశలో ఉందో వివరాలను సేకరించి జిల్లాకలెక్టర్ ముందు ఉంచే ప్రయత్నం చేస్తున్నారు. విధుల్లో చేరిన కలెక్టర్ వారం తిరగకముందే యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 17 మండలాలు ఉంటే ఇప్పటికే 10 మండలాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తూ రికార్డులను పరిశీలించి సమస్యలపై ఆరా తీయడం మొదలు పెట్టారు. ఇదే పరిస్థితి మున్ముందు కొనసాగితే రాజకీయ పలుకుబడితో ఇతర ప్రదేశాలలో డిప్యూటేషన్‌లపై విధులు నిర్వహించే వివిధ శాఖల అధికారుల్లో ఎప్పుడు ఏ ఉపద్రవం ముంచుకొస్తుందోనని ఉరుకులు, పరుగులు తీస్తున్నారు.














# తెలంగాణ విద్యుత్ రంగాన్ని దేశానికే అదర్శంగా నిలుపుతాం

**-డిమాండ్‌కి అనుగుణంగా విద్యుత్ ఉత్పాధన పెంచుతాం**

**-త్వరలో తెలంగాణ నూతన ఎనర్జీ పాలసీ**

**-2025 మే నాటికి పూర్తిస్థాయి విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేస్తాం**

**-వైటిపిఎస్-I యూనిట్ ట్రయల్‌రన్ ప్రారంభంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

*మిర్యాలగూడ, నవంబర్ 3 ప్రభాతవార్త*

తెలంగాణ విద్యుత్ రంగాన్ని దేశానికే అదర్శంగా నిలుపుతామని, డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ఉత్పాధన పెంచుతామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమర్క అన్నారు. అదివారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండల పరిధిలోని వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్ నిర్మాణసనుల మొదటి యూనిట్ సింక్రనైజేషన్ పనులను సహచర మంత్రులు నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలతో కలిసి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్ట విక్రమార్క ప్రారంభించారు. అనంతరం నాలుగువేల మెగవాట్ల నిర్ధేశిత విద్యుత్ ఉత్పాధనకు అవసరమైన బొగ్గు దిగుమతికి అనుకూలంగా విష్ణుపురం నుండి ప్లాంట్ వరకు నిర్మించిన 8 కిలోమీటర్ల రైల్వే లైన్ గుండా కొత్తగూడెం నుండి బొగ్గు లోడుతో వచ్చిన గూడ్స్ వ్యాగన్‌ని జెండా ఊపి ప్రారంభించి సహచర మంత్రులతో కలిసి ప్లాంట్ నిర్మాణ పనుల పురోగతి పరిశీలించి నిర్వాసితులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యవసాయ, పారిశ్రామిక, గృహ రంగాల్లో విద్యుత్ కొరత రాకుండా రాష్ట్ర వ్యాప్తంగా పవర్ డిమాండ్ కనుగుణంగా విద్యుత్ ఉత్పాధన చేపడతామన్నారు. దానిలో భాగంగానే 2028-29 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 22,488 మెగవాట్ల విద్యుత్ డిమాండ్ ఉండవచ్చునని, అది క్రమేపి పెరిగి 2034-35 నాటికి 31,809 మెగావాట్ల డిమాండ్ పెరిగే అవకాశం ఉందన్నారు. అ మేరకు ముందస్తు అంచనాలతో ప్రణాళికలు సిద్దం చేస్తున్నట్లు తెలిపారు. విదేశి బహుళజాతి కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు మార్కెటింగ్ ఇతర అవసరాలను కల్పిస్తామన్నారు. గ్లోబలైజేషన్ నిబంధనల మేరకు గ్రిన్ ఎనర్జీ సాధనకు క్లీన్ ఎనఅండ్ క్లీన్ లక్ష్యంగా సాంప్రదాయేతర ఇంధన వనరుల ద్వారా మరో 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు చేస్తామన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా గ్రిన్ పవర్ ఉత్పత్తిని ప్రవేశపెట్టి సోలార్, హైడ్రో, పంపు ఎనర్జీ లాంటి రకరకాల విద్యుత్ ఉత్పాధనల ద్వారా తెలంగాణ విద్యుత్ రంగం దేశానికే అదర్శంగా ఉండబోతుందన్నారు. వినియోగదారులతో పాటు పరిశ్రమలు, ఇతర అవసరాల కొరకు వినియోగించే నాణ్యమైన మెరుగైన విద్యుత్ అందించేందుకు త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలోనే నూతన ఎనర్జీ పాలసీ ప్రవేశపెడుతామని, ఇందు కోసం విద్యుత్ రంగానికి చెందిన నిష్ణాతులు, మేధావులు, వినియోగదారులు, ప్రజలతో చర్చించి వారి అభిప్రాయం మేరకు అసెంబ్లీలో చర్చించి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, వైటిపిఎస్ చైర్మన్ సందీప్‌కుమార్ సుల్తానియా, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) , కుందూరు జయవీర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా పోలీస్ అధికారి శరత్‌చంద్రపవార్, వైటిపిఎస్ టెక్నికల్ డైరెక్టర్ అజయ్, ప్రాజెక్ట్ డైరెక్టర్ సచ్చిదానంద, చీఫ్ ఇంజనీర్ సమ్మయ్య, టిపిసిసిఈ శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్‌నాయక్ పాల్గొన్నారు.






## ఆసిఫ్ నగర్ కాల్వను పరిశీలించిన కలెక్టర్ హనుమంతరావు

*రామన్నపేట 03 ప్రభాతవార్త*

మండలంలోని తుమ్మలగూడెం గ్రామంలో ప్రవహిస్తున్న ఆసిఫ్ నగర్ కాల్వను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదివారం ఇరిగేషన్, ఆర్ అండ్ బి అధికారులతో పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆసిఫ్ నగర్ కాల్వ ప్రక్షాళనలో భాగంగా ఆసిఫ్ నగర్ కాల్వను, తుమ్మలగూడెం పెద్ద చెరువును పరిశీలించారు. త్వరలో మూసి ప్రక్షాళన రాష్ట్ర మంత్రులతో శంకుస్థాపన కార్యక్రమం కానుంది. ఆయన వెంట రామన్నపేట వలిగొండ తహసీల్దార్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూన బాలకిషన్, గ్రామపంచాయతీ సెక్రటరీ రసూల్, గర్దాసు రాఘవులు, మిరియాల వెంకన్న, మంటి మల్లేష్, మేకల నరేష్, పలుగుల మల్లేష్, పగడాల భిక్షపతి, రాదరపు మహేష్, దానిపుట్టల నరేష్, బట్టు విజయ్, రుద్రాల విక్కి, గర్దాసు వేణు, పబ్బు మంచెందర్, గేరా సాయి, బాలరాజు, కేస సాయి ఉన్నారు.



## నేడే బిసి కమిషన్ నల్గొండకు రాక

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దమాషాను పేర్కొనే విషయంపై బహిరంగ విచారణ. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని వివిధ వర్గాల ప్రజాభిప్రాయ సేకరణ. స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దమాషాను పేర్కొనే విషయంపై రాష్ట్ర బిసి కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బహిరంగ విచారణలో భాగంగా సోమవారం నల్గొండ జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ వెనకబడిన తరగతుల కమిషన్ చైర్మెన్ నిరంజన్ అధ్యక్షతన సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మిలు జిల్లాకు రానున్నారని బిసి కమిషన్ ఉదయం 9.30 గంటలకు నల్గొండ జిల్లా కేంద్రానికి చేరుకొంటారని. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్‌లో ఉమ్మడి నల్గొండ జిల్లాకు సంబంధించిన సామాజిక వర్గాల వారు, ప్రజాప్రతినిధులు, ఆసక్తి ఉన్నవారి నుండి స్థానిక సంస్థల వారిగా కల్పించాల్పిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాపై ప్రజాభిప్రాయాన్ని రాత పూర్వకంగా స్వీకరించడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. సాయంత్రం 4.30 గంటలకు అక్కడే బిసి కమిషన్ ప్రెస్‌మీట్ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.



# రాత్రి సమయాలలో ఇసుక రవాణా

**పోలీసులకు చెప్పిన ఫలితం లేదంటున్న గ్రామస్తులు**

**మామూళ్ల మత్తులో అధికారులు**

**ఇసుక అక్రమ రవాణాకు సహకరిస్తున్న పోలీసులు**

*తిరుమలగిరి 03 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మరియు తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో రాత్రి సమయాల్లో ఏలాంటి పర్మిషన్ లేకుండా విచ్చలవిడిగా అక్రమ రవాణా చేస్తున్నారని ఆ గ్రామాల ప్రజలు చెబుతున్నారు. అనంతారం బిక్కేరు వాగు నుంచి రోజువారిగా 10 నుండి 20 ట్రాక్టర్ల వరకు అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు. రవాణా చేస్తున్న ట్రాక్టర్ యజమానులు పోలీసు వారికి ఒక్కో ట్రాక్టర్‌కు వెయ్యి రూపాయల చొప్పున రోజువారీ మామూలు ఇస్తున్నారని ప్రజలలో చర్చించుకుంటున్నారు. ఇక నుండి రోజువారీ ఏలాంటి పర్మిషన్ లేకుండా కొడుతున్నప్పటికి పోలీసు వారు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు. ఇవన్నీ తెలిసిన తెలియనట్లుగా పోలీసు వారు నటిస్తున్నారని జనంలో చర్చగా మారింది. గతంలో స్థానిక ఎమ్మెల్యే ఇక్కడ నుండి ఇసుక తీయవద్దని ఎస్ఐకి ఫోన్ చేసి చెప్పిన సంఘటనలు ఉన్నాయని అయినా ఎమ్మెల్యే మాటనే తుంగలో తొక్కినట్లు పోలీసు వారు ప్రవర్తిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా దారులకు సహకరిస్తున్న పోలీసు వారిపై చర్యలు తీసుకోవాలని ఈ గ్రామాల ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు. రాత్రి సమయాలలో అక్రమంగా ఇసుక రవాణా చేసినందుకు పోలీసు నైట్ డ్యూటీ చేసేవారు ఫోన్ పే గూగుల్ పే ద్వారా మామూలు తీసుకున్న సంఘటనలు కూడా ఉన్నాయని పై అధికారులకు తెలిసిన ఎ వ ం ౕ ు వట్టించుకోవడం లేదని ఈ గ్రామాల ( ఎ ౕ జ ల ు ఆరోపిస్తున్నారు. ఈ గ్రామాల నుండి అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని పోలీసులకు సమాచారం ఎ ని న సా ం ౕ ు ఇచ్చినప్పటికి ఫలితం లేదని రాత్రి సమయాలలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 100కు ఫోన్ చేసిన ఇసుక మాఫియాకు పోలీసు వారు సమాచారం అందిస్తున్నారని ఇలాంటి పోలీసు వారిపై చర్యలు తీసుకోవాలని ఈ గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత మూడు రోజుల క్రితం తెల్లవారుజామున అక్రమంగా ఇసుక తోలుతున్న ట్రాక్టర్ వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన సంఘటనలు కూడా ఎదురయ్యాయి. ఆర్టీసీ వారు పోలీసులకు సమాచారం ఇస్తామని చెప్పడంతో ఇసుక ట్రాక్టర్ యజమానులు ఆర్టీసీ వారితో మాట్లాడుకుని సెటిల్‌మెంట్ చేసుకున్న సంఘటనలు ఉన్నాయని ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ ట్రాక్టర్ డ్రైవర్లకు లైసెన్సులు కూడా సరిగా లేవని అదే కాకుండా కమర్షియల్ ట్రాక్టర్లు కాకుండా అగ్రికల్చర్ ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని ఇలాంటి ట్రాక్టర్లపై కేసులు నమోదు చేయాలని పలువురు గ్రామ ప్రజలు పై అధికారుల పర్మిషన్‌తో ఇసుకను తోలుకోవాలని కోరుతున్నారు. ఈ అక్రమ ఇసుకను అరికట్టి పర్మిషన్ తీసుకోని ఇసుక రావాలని కోరుకునే విధంగా చర్యలు తీసుకోని పగటిపూట ఇసుక రవాణా జరిగే విధంగా చూడాలని గ్రామ ప్రజలు పై అధికారులను కోరుతున్నారు. ఇలాంటి అక్రమ ఇసుక రవాణాదారులపై కేసు నమోదు చేసి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

